
ఎక్కడికక్కడే అడ్డగింత


జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

- జిల్లాలో కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్
- చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు
- అన్ని మండల కేంద్రాల్లో నేతల నిర్బంధం
- ప్రధాన కూడళ్లల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు

..వివరాలు లోపలి పేజీల్లో..

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



కామారెడ్డి
20
మంగళవారం 1 ఆగస్టు 2017



జిల్లా హక్కు.. పాలకేనా?

8

- ఉమ్మడి జిల్లాకు సింగూరు నీరు విడుదలయ్యేనా?
- నిజాంసాగర్‌లో రోజురోజుకూ అడుగంటుతున్న నీరు
- ప్రాజెక్టులోకి నేటికీ చేరని వరద నీరు
- ప్రస్తుతం 1.35 టీఎంసీలే ఉన్న నీటి నిల్వ
- సింగూర్ నీటిపైనే ఉభయ జిల్లాల రైతుల ఆశలు
- ప్రస్తుతం సింగూర్‌లో నిల్వఉన్న 18.5 టీఎంసీల నీరు
- 5 టీఎంసీల నీరు వదిలితేనే ఖరీఫ్ గట్టెక్కే అవకాశం
- ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేనే నీటి విడుదల

ఈసారి సింగూరు జలాల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులు తమ హక్కును దక్కించుకునే అవకాశం కనిపించడం లేదు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింది నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం సింగూర్ జలాలను ఎప్పుడు విడుదల చేస్తుందా..? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా భారీ వర్షాలు కురవకపోవడంతో రైతులు సింగూరు నీటిపైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం సింగూరులో 18.5 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అందులో నుంచి కేవలం 5 టీఎంసీల నీటిని విడుదల చేస్తే సాగర్ కింద ఖరీఫ్ పంటలు గట్టెక్కే అవకాశం ఉంది. ఈ విషయంలో మంత్రి పోచారం స్పందించాలని రైతులు కోరుతున్నారు.

రైతు ముంగిటకు.. రెవెన్యూ సేవలు!

8




- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చెక్
- రైతుల ముంగిటకు వెళ్లి భూ సమస్యలను తెలుసుకుంటున్న రెవెన్యూ అధికారులు
- దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఫలితాలను బట్టి అన్ని గ్రామాలకు వర్తింపు

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టింది. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చెక్ పెట్టేందుకు రెవెన్యూ అధికారులు రైతుల ముంగిటకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇందు కోసం తహసీల్దార్, రెవెన్యూ కార్యదర్శి, ఇతర సిబ్బందితో కలిసి బృందంగా గ్రామాల బాట పడుతున్నారు.

అన్నదాతకు.. నకిలీ దెబ్బ!

20



- నకిలీ విత్తనాలతో నట్టేట మునుగుతున్న రైతులు
- పెరిగిపోతున్న నకిలీ విత్తనాల దందా
- లక్షల్లో దండుకుంటున్న వ్యాపారులు
- పెట్టుబడులు నష్టపోతూ ఆర్థికంగా కుంగిపోతున్న అన్నదాత

నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం కనిపించడం లేదు. కల్తీగాళ్లు దొడ్డిదారులు వెతుక్కుంటూనే ఉన్నారు. నకిలీ విత్తనాలను అన్నదాతలకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. అప్పు చేసి మరీ పంటలకు పెట్టుబడులు పెడుతున్న చిన్న, సన్నకారు రైతులు నకిలీ దెబ్బకు కుదేలవుతున్నారు. ఆర్థికంగా కుంగిపోయి లబోదిబోమంటున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జిల్లాలో 86 లక్షల మొక్కలు నాటాం

- డీఆర్‌డీవో పీడీ చంద్రమోహన్‌రెడ్డి



ఆంధ్రజ్యోతి : హరితహారంలో భాగంగా ఎన్ని మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

పీడీ : హరితహారం మూడో విడతలో భాగంగా జిల్లాలో 1.35 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఆంధ్రజ్యోతి : ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు?

పీడీ : ఆదివారం వరకు జిల్లాలో 86 లక్షల మొక్కలు నాటడం జరిగింది. దీంతో జిల్లాలో 80 శాతం మొక్కలు నాటి రాష్ట్రంలో ముందు వరుసలో ఉన్నాం.

ఆంధ్రజ్యోతి : మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎప్పుడు ముగిస్తారు?

పీడీ : టార్గెట్ పూర్తి అయ్యే వరకు కార్యక్రమం కొనసాగుతుంది. త్వరగా పూర్తి చేయాలనే సమయాన్ని సూచిస్తుండడంతో సరైన ఫలితాలు రాకపోవడంతోనే లక్ష్యాన్ని పూర్తి చేసే వరకు గడువు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : టార్గెట్ పూర్తి చేసిన వారికి ప్రశంసాపత్రాలు ఇస్తారా?

పీడీ : తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలు నాటి టార్గెట్ పూర్తి చేసిన అధికారులకు ప్రశంసాప్రతంతో పాటు అవార్డులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశాం. అలాగే తక్కువ లక్ష్యాన్ని పూర్తి చేసిన వారికి మెమోలు సైతం ఇవ్వనున్నాం.

ఆంధ్రజ్యోతి : నాటిన మొక్కల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

పీడీ : నాటిన మొక్కలను సంరక్షించేందుకు ఈ సంవత్సరం నుంచి గ్రీన్ బ్రిగేడియర్స్‌ను ఏర్పాటు చేయనున్నాం. ఇందులో భాగంగా పాఠశాలలు, గ్రామాల్లో, కార్యాలయాల్లో అధికారులు, విద్యార్థులు, మహిళలతో వేర్వేరుగా గ్రీన్ బ్రిగేడియర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : గ్రీన్ బ్రిగేడియర్స్‌ను జిల్లా ఇప్పటి వరకు ఏర్పాటు చేశారా?

పీడీ : ప్రస్తుతం వివరాలు సేకరణలో ఉన్నాం. మహిళా బ్రిగేడియర్స్ ఏర్పాటు చేయడంలో రాష్ట్రంలో జిల్లా 2వ స్థానంలో ఉంది.

ఆంధ్రజ్యోతి : బ్రిగేడియర్స్ ఎలాంటి విధులు నిర్వహిస్తారు?

పీడీ : బ్రిగేడియర్స్ 100 శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకుంటారు. మొక్కలకు నీళ్లు పోయడం నుంచి మొదలుకొని వాటి సంరక్షణ బాధ్యతనూ వారే తీసుకుంటారు. ఏవైనా చనిపోయిన మొక్కల స్థానాల్లో కొత్త మొక్కలను నాటుతారు. ప్రతీ లీడర్ పేరు, ఫోన్ నెంబర్ తదితర వివరాలన్ని తమ వద్ద ఉంటాయి. పని ప్రదేశంలో ఒక మనిషితో పాటు మహిళా సైన్యం, ఫీల్డ్ అసిస్టెంట్ పనిచేస్తారు.

ఆంధ్రజ్యోతి : మొక్కలకు నీళ్ల పెట్టేందుకు ఎలాంటి ప్రణాళికలు తయారు చేస్తున్నారు?

పీడీ : వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వాటర్ ట్యాంకర్‌కు రూ.480 ఇచ్చేది, ప్రస్తుతం రూ.500 ఇస్తున్నాం. ఎక్కువ మొక్కలు నాటిన స్థలాల్లో ఫాంపాండ్ గుంతలు తవ్వనున్నాం.

ఆంధ్రజ్యోతి : రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారా?

పీడీ : ఈసారి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం లేదు. తమ వద్ద మొక్కలు చిన్నవిగా ఉండడంతో ప్రభుత్వం పెద్ద మొక్కలు మాత్రమే నాటాలనే ఆదేశాల మేరకు ఫారెస్ట్ వారు నాటుతున్నారు.

- కామారెడ్డి రూరల్

'రియల్' వ్యాపారుల ధిక్కారం!

● వెంచర్లలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలనే నిబంధనలకు నీళ్లు

ఆంధ్రజ్యోతి ఫోకస్ focus



రామేశ్వర్‌పల్లిలో శివారులోని వెంచర్‌లో మొక్కలు నాటని దృశ్యం



అడ్లూర్ శివారులో..

కామారెడ్డి రూరల్ : రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా అందులో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, రోడ్లు, మురికి కాలువలు తదితర వసతులు కల్పించిన తర్వాతనే ప్లాట్లుగా చేసి ప్రజలకు విక్రయించాలనే నిబంధనలున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా రియల్ వ్యాపారులు ఇష్టానుసారంగా కనీసం రోడ్లు, మురికి కాలువలు కూడా నిర్మించకుండానే ప్లాట్లను ప్రజలకు విక్రయించారు. అంతేగాకుండా ఓపెన్ స్థలాలను గ్రామ పంచాయతీలకు చూపించాల్సిన బాధ్యతను కూడా విస్మరించి ఇష్టానుసారంగా వ్యవహరించారు. రియల్ వెంచర్లలో ఏర్పాటు చేసిన రోడ్లకు ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలనే నిబంధనను కూడా 90 శాతానికి పైగా ఎవరూ పాటించడం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగానైనా రియల్ ఎస్టేట్ వెంచర్లలోని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని ఇదివరకే సంబంధిత వ్యాపారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం సమాచారాన్ని అందజేసినా ఇప్పటి వరకు కామారెడ్డి మండలంలోని ఏ ఒక్క వెంచర్‌లో మొక్కలు నాటిన దాఖలాలు లేవు. ప్లాట్లను విక్రయించిన తర్వాత ఇక తామెందుకు వెంచర్లను డెవలప్ చేస్తామని, దాని ద్వారా మాకేంటి లాభం అన్నట్లుగా వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. అధికారులు సైతం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతోనే వ్యాపారులు నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. రోడ్లకు ఇరువైపులా మొక్కలు తప్పనిసరిగా నాటాలని మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు ఇదివరకే రియల్ వ్యాపారులకు సూచించారు. కాగా వారు మమ్మల్ని ఏమి చేస్తారులే అనే ధోరణితోనే వ్యాపారులు మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు కేటాయించిన ఓపెన్ స్థలాల్లో స్థానిక అధికారులే మొక్కలు నాటించాల్సి ఉండగా ఇక్కడ కూడా మొక్కలు నాటడం లేదు. అయితే ఎక్కువ సంఖ్యలో అధికారులకు ఓపెన్ స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలియకపోవడంతో మొక్కలు నాటడం లేదని పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనైనా మొక్కలు నాటుదామంటే వారికి కూడా ఓపెన్ స్థలాలు ఎక్కడున్నాయో తెలియడం లేదని పేర్కొంటున్నారని అధికారులు అంటున్నారు. ఇలాగైనా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం మాట అటుంచితే అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయే అవకాశాలున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. అంతేగాకుండా బైపాస్ రోడ్డు పక్కన గల గ్రామాల్లో మొక్కలు నాటేందుకు స్థలాలు లేకపోవడంతో ఆ గ్రామాల లక్ష్యాలు కూడా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. వీరి లక్ష్యం పూర్తి కావాలంటే రియల్ ఎస్టేట్ వెంచర్లలోని ఓపెన్ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటితే తప్ప లక్ష్యం పూర్తి కావడం కష్టమేనని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రియల్ వెంచర్లలో మొక్కలు నాటి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మొక్కలు నాటడానికి తవ్విన గుంతలు



ఫొటోన్యూస్

ఒకవైపు జోరు..
మరో వైపు నిర్లక్ష్యం!

జిల్లాలో ఒక వైపు జోరుగా హరితహారం జరుగుతుంటే మరో వైపు కొందరు అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ సమీపంలోని సర్వే నం.527లో మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన అధికారులు మొక్కలను నాటేందుకు తెచ్చి నాటకుండానే వదిలివేయడంతో మొక్కలు ఇలా ఎండిపోతున్నాయి.

- ఫొటోగ్రాఫర్ కామారెడ్డి

గుంతల వద్ద ఎండిపోతున్న మొక్కలు ఇలా..



దీపాలను మంచినూనెతో వెలిగించొద్దు..

● ఆధ్యాత్మికం



కామారెడ్డి రూరల్ : దేవుళ్లకు హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు చేస్తున్న వారెవరు కూడా దేవుళ్ల ఎదుట దీపాలను మంచి నూనెతో వెలిగించొద్దు. దీపాలను వెలిగించేందుకు ఇప్ప నూనె, నువ్వుల నూనె లేదా నెయ్యితో వెలిగించాలే తప్ప మంచి నూనెను వాడకూడదు. దీపంలో వత్తులు వేసి వెలిగించే ముందు అగ్గిపెట్టెతో వెలిగించకుండా ముందుగా అగర్‌బత్తీని వెలిగించి దాని ద్వారానే దీపాన్ని వెలిగించాలి. దీపాన్ని వెలిగించిన వెంటనే దీపాన్ని మొక్కుకుని తదుపరి పూజా కార్యక్రమాలను ప్రారంభించాలి. దీని ద్వారా మోక్షం కలుగుతుందని వేద పండితులు చెబుతుంటారు.

Leader Voice

లీడర్ వాయిస్

పీటీఎఫ్‌లను పర్మినెంట్ చేయాలి..

- తుమ్మ వెంకటి, పీటీఎఫ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



కామారెడ్డి రూరల్ : సుమారు 28 ఏళ్లుగా ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పీటీఎఫ్‌లను ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లాలో సుమారు 80 మంది వరకు పీటీఎఫ్‌లు వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. పీటీఎఫ్‌లు చాలీ చాలని వేతనాలతో అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.1623 వేతనంతో తమ కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో కనీసం వేతనాలు అమలు చేస్తుంటే తమకు మాత్రం ఇస్తున్న రూ.1623తో ఎలా తమ కుటుంబాలను పోషించుకోవాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.

పిట్లం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

● చిన్నకోడప్‌గల్ వద్ద రెండు ఆటోలు ఢీ ● 12 మందికి తీవ్ర గాయాలు ● నలుగురి పరిస్థితి విషమం


ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆటో



ఆసుపత్రి ఎదుట బాధితుల కుటుంబ సభ్యులు


తీవ్రంగా గాయపడ్డ గంగవ్వ


సిద్ధన్న


రేణ

పిట్లం : పిట్లం మండల జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం చిన్నకోడప్‌గల్ సబ్‌స్టేషన్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొనడంతో 12 మందికి గాయాలు అయ్యాయి. అందులో నలుగురికి కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. మితిమిరీన వేగం కారణంగా ఈ భారీ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. ప్రమాదం జరిగిన స్థలానికి అరగంట వరకు ఎవ్వరూ రాకపోవడంతో స్థానికులే స్పందించి ప్రమాదంలో గాయపడ్డ వారిని ఇతర ఆటోల్లో పిట్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ప్రమాదంలో సిద్ధన్న (గోద్మెగాం) కాలు విరిగి రోడ్డుపై పడింది. అన్నారం బాలవ్వ(చిన్నకొడప్‌గల్) రెండు కాల్లు విరిగాయి, రొడ్డ సుందరవ్వ గోద్మెగాం కాలు విరిగింది. గంగవ్వ(తిమ్మానగర్) కాలు విరిగింది. మల్కయ్య(గోద్మెగాం) తీవ్ర గాయాలు, హన్మంత్(పిట్లం) చిన్నారి రేణా(గోద్మెగాం), జాధవ రవి(కోడప్గల్ తండా), శ్రీను (చిన్నకొడప్గల్ తండా), గైని వితవ్వ(కారేగాం) లాల్‌సింగ్(కారెంగాం తండా), నూనవత్ మారుతి(కారేగాం), బాబు(పిట్లం), చింటు(పిట్లం), వీరికి పిట్లం ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం 10 మందికి తీవ్రంగా గాయాలు అయి రక్తస్రావం కావడంతో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ఈ సంఘటన స్థలానికి పిట్లం పోలీసులు చేరుకుని పూర్థిస్థాయి విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టెషన్ ఇన్‌చార్జి రాజలింగం తెలిపారు.

అందుబాటులో లేని వైద్యులు ..

ప్రమాదంలో గాయపడ్డ వారిని పిట్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ఆసుపత్రిలో వైద్యుడు ఒక్కరే ఉండడంతో గాయాలైన వారి కుటుంభ సభ్యులు వైద్యుల పని తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజావాణికి 135 వినతులు


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలపై 135 మంది ప్రజావాణిలో వినతి పత్రాలను అందజేసి తమ సమస్యలను విన్నవించారు. ఎక్కువగా భూ సమస్యలు, వృద్ధాప్య, బీడీ కార్మికుల, వితంతు, వికలాంగుల పించన్ల కోసం ఎక్కువ మంది విన్నవించారు. గాంధారి మండలం తిప్పారం తండాకు చెందిన పలువురు తమకు బూర్గుల్ గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే 9 కి.మీలు వస్తుందని బాపుకాన్ చెరువు వద్ద 6 రింగులు వేస్తే రెండున్నరార కి.మీలలోనే బూర్గుల్ గ్రామ పంచాయితీవస్తుందని తెలిపారు. గతంలో మూడు ప్రజావాణిలలో తెలిపిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు తెలిపారు. కలెక్టర్ స్పందించి 6 సిమెంట్ పైప్‌ల రింగులు వేయించి మోరం పోస్తే 7.కి.మీల దూరం తగ్గుతుందని తెలిపారు. భీర్కుర్ నుంచి తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తామని తహసీల్దార్ చెప్తున్నారని తమ భూములు తమకే ఇవ్వాలని కలెక్టర్‌కు కోరారు. 30 మంది వరకువచ్చి తమ గోడును కలెక్టర్‌కు విన్నవించారు.సదాశివనగర్ మండలం అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన బిట్ల రాజవ్వ తాను గత 6 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ పథకం కింద లెంటల్‌లేవల్ వరకు నిర్మించుకున్న ఇందిరమ్మ బిల్లు రాలేదని ఎలాగైనా ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. గతంలో హౌసింగ్ అధికారులకు పూర్తి సమాచారం ఇచ్చిన ఒకబిల్లు కూడా మంజూరు చేయలేదని వాపోయింది. ఇంధిరమ్మ పథకం కింద బిల్లు ఇప్పించాలని కోరింది. బీబీపేట మండలం ఇస్సానగర్‌కు చెందిన అనసూయ బీడీ పింఛన్ మంజూరు చేయడం లేదని స్థానిక మండలాధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న జీవనభృతి పింఛన్ మంజూరు చేయడం లేదని కలెక్టర్‌కు విన్నవించింది. సంబందిత ఎంపీడీవో విచారణ చేసి జీవనభృతి పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్‌ను అదేశించారు. ఎల్లారెడ్డి మండలం గండిమాసాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని కొత్తపల్లికి చెందిన సుజాత ఒక అబ్బాయి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరింది. కామారెడ్డి లిమ్రా మిల్లత్ పీజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ మూబీన్, ప్రభుత్వ కార్యాలయాలల్లో ఉర్దులో బోర్డులు ఏర్పాటు చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల పేర్లను ఉర్దులో కూడా రాయాలని కోరారు. పీడీఎస్‌యూ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు అదికంగా వసులు చేస్తున్నా మౌలిక వసతులు సమకూర్చడం లేదని అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు ఎల్.ఎన్. అజాద్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పి.శ్రీనివాస్ తనకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం కల్పించాలని కోరారు. తన తండ్రి 1980లో ఆన్ డ్యూటీలో ఉండగా మృతి చెందాడని కారుణ్య నియామకం ద్వారా ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా అధికారులు తనకు నియమక ఉత్తర్వులు ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే కలెక్టర్ సంబందిత ఆర్టీసీ అధికారులకు కారుణ్య నియమక ఉత్తర్వులు ఇవ్వాలని అదేశించారు.

మట్కా ఆడుతున్న ఏడుగురి అరెస్టు

● రూ.5200ల నగదు, మట్కా చార్ట్ స్వాధీనం
● పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్


కేసు వివరాలను వెల్లడిస్తున్న పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్


కామారెడ్డి: మట్కా ఆడుతున్నారనే సమాచారం మేరకు పట్టణ పోలీసులు గోదాం రోడ్డులో దాడులు నిర్వహించగా మట్కా ఆడుతున్న ఏడుగురిని సోమవారం అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. ఆయన పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్కా అడుతున్న వారి వివరాలను వెల్లడించారు. కామారెడ్డి ఇందిరానగర్ కాలనీకి చెందిన సయ్యాద్ బాషా, స్టేషన్ రోడ్డుకు చెందిన షేక్‌భాషా, చేగుంటకు చెందిన సుండుగు సతీష్, కానుగంటి నర్సింలు, నిజాంపేటకు చెందిన బస్వాపూరం తిరుపతిరెడ్డి,లింగంపేటకు చెందిన అశోక్, లక్ష్మణ్‌రావులు మట్కా అడుతున్నారనే సమాచారం మేరకు పట్టణ ఏఎస్సైలు రాములు, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా మట్కా చార్ట్‌తో పాటు వారి వద్ద నుంచి రూ.5200ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. మట్కా అడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు.సమావేశంలో ఏఎస్సై రాములు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కజొన్న చేనులో పసికందు లభ్యం


పసికందును ఐసీడీఎస్ అధికారులకు అప్పగిస్తున్న పోలీసులు

బిచ్కుంద : పెద్ద కోడప్గల్ మండలం టీకారం తండాలో సోమవారం సాయంత్రం మొక్కజొన్న చేనులో రెండు రోజుల మగ పసికందు లభ్యమైంది. ఆ పసికందు అరుపులు విన్న తాండావాసులు మొక్కజొన్న చేనుకు చేరుకుని పసికందును ఓదారుస్తూ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్‌ఐ నవీన్ సంఘటన స్థలానికి చేరుకుని పసికందును ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పసికందు ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో వెంటనే ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించగా వారు పసికందును జిల్లా శిశుసంక్షేమ శాఖకు తరలించారు. గ్రామ వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

••• ప్రాజెక్టుల సమాచారం •••



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,900
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,500
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	ఫిదా
శాంతి	బాహుబలి 2
దర్శన్	గౌతమ్‌నంద

పేకాట రాయుళ్ల అరెస్ట్

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌లో పేకాట స్థావరంపై దాడిచేసి ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై రాంబాబు సోమవారం తెలిపారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వద్ద నుంచి రూ.8830లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేస నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బెల్టుషాపుపై పోలీసుల దాడి

మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో బెల్టుషాపుపై దాడిచేసి ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకోని నిర్వహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు సోమవారం తెలిపారు. గ్రామంలో మాచర్ల వెంకట్రామగౌడ్ నిర్వహిస్తున్న బెల్టుషాపుపై దాడి చేసి 5బీరు బాటీళ్ల స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

డయల్ యువర్ ఎస్పీకి 5 ఫిర్యాదులు

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్వేతారెడ్డి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి 5 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి పోలీసుస్టేషన్ పరిధిలో-1, లింగంపేట్ పోలీసు స్టేషన్ పరిధిలో-1, సదాశివనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో-1, రాజంపేట పోలీసుస్టేషన్ పరిధిలో-1, నాగిరెడ్డిపేట పోలీసుస్టేషన్ పరిదిలో-1 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు స్టేషన్ల పరిధిలోని ఎస్‌హెచ్‌వోలు సమస్యలను పరిష్కరించాలని అదేశించినట్లు ఎస్పీ తెలిపారు.

పట్టణంలో గుంపులుగా కోతుల స్వైరవిహారం

● ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలనీల్లో ప్రజలకు తప్పని తిప్పలు ● వానరులను తరిమేందుకు నానా తంటాలు ● పట్టించుకోని అధికారులు





పట్టణంలోని పలు కాలనీల్లో కోతుల సంచారం ఇలా..

కామారెడ్డిటౌన్: కామారెడ్డి పట్టణంలో ప్రజలకు కోతుల బెడద తప్పడం లేదు. ప్రతీ రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ నివాసాల వద్ద కోతులు గుంపులుగా స్వైర విహారం చేయడం వాటి చేష్టలతో సందడి చేయడంతో ప్రజలు బెంబేలేత్తుతున్నారు. కొన్ని కోతులు ఇళ్లలోకి చొరబడి నానా హంగామా సృష్టించి ఇళ్లలోని ఆహారాన్ని ఎత్తుకెళ్తున్నాయి. కాలమేదైనా కోతులు మాత్రం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో పుర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వాటిని తరిమి కొట్టేందుకు నానా అవస్థలు పడుతున్నారు. మరి కొందరు కోతుల దాడిలో గాయలపాలవుతున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు వానరులు పట్టణంలో అన్ని వార్డుల్లో గుంపులు గుంపులుగా వందల సంఖ్యలో ఇళ్లపై దాడికి దిగుతున్నాయి. చిన్నారులు, మహిళలు వాటిని చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. కర్రలతో వాటిని తరమడం, టపాకాయలు పేల్చినా ఫలితం లభించడంలేదని ప్రజలు వాపోతున్నారు. తరిమి కొట్టగానే మళ్లీ తిరిగి గుంపులుగా వస్తున్నాయ ని ప్రజలు తెలుపుతున్నారు. బయట రోడ్లపై వస్తువులు పట్టుకుంటే చాలు, అలాగే కురగాయాలు, తినే వస్తువులు కనబడితే చాలు అవి దాడికి దిగుతున్నాయని తెలుపుతున్నారు. కొందరి ఇళ్లపై కోతులు సంచరించడంతో ఇళ్లపై పేంకులు,రేకులు ధ్వంసమవుతున్నాయి. చాలా రోజులుగా పట్టణంలో కోతులు స్వైరవిహారం చేస్తున్నా అధికారులకు చీమ కుట్టిన్నట్లుగా లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్వ్యూ

గోదావరి జలాల పైప్‌లైన్ పనులు పూర్తి చేస్తున్నాం



జగన్, ఏఈ, మున్సిపల్ కామారెడ్డి

ఆంధ్రజ్యోతి: కామారెడ్డి పట్టణంలో చాలా కాలనీలో గోదావరి జలాల పైప్‌లైన్ పనులు పూర్తి కాలేవు కదా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

ఏఈ: పటణంలో అన్ని వార్డులో దాదాపు గోదావరి జలాల పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. ఇంకా ఆయా కాలనీలో అక్కడక్కడ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. మున్సిపల్ కౌన్సిల్‌లో సైతం మితతా పనులు పూర్తి చేయాలనీ తీర్మానం చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. మరో రెండు నెలల్లో 100శాతం కాలనీలో గోదావరి జలాల పైప్‌లైన్ పనులు పూర్తవుతాయి.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో వీధిలైట్లు వెలగడం లేవు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఏఈ: వర్షాకాలం కావడంతో వర్షాలు, ఈదురుగాలులతో వీధిలైట్లు దెబ్బతింటాయి. వెలగక ఇబ్బందులు ఎర్పడుతాయి. అయినా కౌన్సిలర్‌ల విన్నపం మెరకు చర్యలు చేపడుతున్నాం. మెటీరియల్ లేక ఇబ్బందులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో సీసీ, బీటీ రోడ్ల పనులు పర్యవెక్షణ చేయడం లేరని, అంతా నాసిరకంగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ?

ఏఈ: అలాంటిది ఏమీ లేదు. వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నాం. నాసిరకంగా పనులు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

- కామారెడ్డి టౌన్

కామారెడ్డిలో వెన్నెల్లో ఆడపిల్ల షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ



షార్ట్‌ఫిల్మ్‌ను చిత్రీకరిస్తున్న దృశ్యం

కామారెడ్డి రూరల్ : సుచన్ ఫిలిమ్స్ పతాకంపై 17వ చిత్రంగా వెన్నెల్లో ఆడపిల్ల అనే షార్ట్ ఫిల్మ్‌ను కామారెడ్డిలో చిత్రీకరిస్తున్నారు. గత రెండు రోజులుగా ఈ ఫిల్మ్ చిత్రీకరణ జరుపుకుంటోంది. కామారెడ్డిలోని అఖిల ఆసుపత్రిలో చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు చంద్రశేఖర్ పుట్ట మాట్లాడుతూ...ఈ చిత్రం వారం రోజుల పాటు కామారెడ్డి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ నటీనటుల కొరత ఉందన్నారు.ఇప్పటికైనా ఆసక్తిగల వారి కి ఉచితంగా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల వారికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఆసక్తి గల వారు 9440014880 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. వెన్నెల్లో ఆడపిల్ల షార్ట్‌ఫిల్మ్‌లో ఇందులో ప్రముఖ వైద్యుడు పుట్ట మల్లికార్జున్ కూడా నటించాడని తెలిపారు.నటీనటులుగా సాయి, మహేష్, స్వాతి, శ్రీను, సుమిత్ర, అక్షయ్, బేబి దివ్యశ్రీలు నటిస్తున్నారని తెలిపారు. కో-డైరెక్టర్‌గా రాజిరెడ్డి బండారి, కాస్టుమ్స్, మేకప్ సుమశేఖర్ పుట్ట, కెమెరా అనురాగ్, శ్రావన్, కుమార్, లింబాద్రి, అశోక్, సంజీవ్‌లు సాంకేతిక నిపుణులుగా, సాయి రైడర్ (హీరో) స్వాతి హద్రిక్ (హిరోయిన్)లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

పిల్లలందరికీ మిసిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

● జిల్లా వైద్యాధికారి మధుశ్రీ

కామారెడ్డి రూరల్ : 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరికీ తప్పకుండా మిసిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కె.మధుశ్రీ కోరారు. సోమవారం కామారెడ్డి ఎంఈవో కార్యాలయ ఆవరణలోని ఎమ్మార్సీ భవనంలో ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, నోడల్ టీచర్స్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి వ్యాక్సిన్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మొదటి విడతగా ఉత్తర భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ నిర్వహించగా ఎలాంటి దుష్పరిణామాలు సంభవించలేవన్నారు. దీనిపై ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ వ్యాధి చాలా భయంకరమైనదని, ప్రపంచంలో జరిగే మరణాల మొత్తంలో మన దేశంలోనే ముప్పావువంతు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పకుండా ఈ టీకాలు ఇప్పించడం మన అందరి బాధ్యత అన్నారు. గర్భంతో ఉన్న మహిళలకు రుబెల్లా సోకితే అది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలి

● డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి

కామారెడ్డి: జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం యూత్ టూరిజం, కల్చర్ డిపార్టుమెంట్ ప్లాంటేషన్ 'డే' సందర్భంగా 150 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో సహా ప్రతీ ఒక్కరు పాలు పంచుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను పెంచుకోవాలన్నారు. మొక్కలు నాటామా అంటే నాటాము అన్న రితిగా కాకుండా ప్రతీ మొక్కను సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ స్టేడియం నుంచి 200ల మంది యువతీ, యువకులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలలో యువతి, యువకులు నినాదాలు చేశారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చెట్లు ఉంటే క్షేమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సోహాయిల్, చంద్రశేఖర్, వై. దామోదర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ కార్యాలయం సిబ్బంది శంకర్, మంజునాథం, గంగాధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన సిద్ధరామేశ్వర ఆలయం

● 116లీటర్లతో స్వామివారికి క్షీరాభీషేకం

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న పార్వతీ సిద్దరామేశ్వర ఆలయం సోమవారం శివనామస్మరణతో మారుమ్రోగింది. శ్రావణమాసం సోమవారం పురస్కరించుకోని మండలకేంద్రంతో పాటుగా జిల్లా నలుమూలల నుంచి అధికసంఖ్యలో భక్తులు వెకువజాము నుంచే ఆలయానికి చేరుకొని ఆలయంలోని మూలబావి వద్ద స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిచ్కుందకు చెందిన వ్యాపారి కోలావర్ రాములు, వారి కుటుంబసభ్యులు స్వామివారికి 116లీటర్లతో క్షీరాభీషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కోడేను కట్టి, గండదీపాలను తీసి, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం ఎదుట దుకాణాలు వెలిశాయి.

సీఐటీయూ ఉద్యమ నాయకులపై కేసు కొట్టివేత

కామారెడ్డి: బీడీ కార్మికులకు వెయ్యి రూపాయల జీవన భృతి కోసం పోరాటడిన ఉద్యమ నాయకులు,కార్మికులపై పోలీసులు పెట్టిన కేసును సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు జడ్జీ కేసును కొట్టివేస్తూ సంచలనమైన తీర్పును ఇచ్చారు. సదాశివనగర్ మండల కేంద్రంలో బీడీ కార్మికులకు జీవన భృతి పింఛన్ ఇవ్వాలని బీడీ కార్మికుల పక్షాణ నిలబడి పోరాడిన ఉద్యమ నాయకులు 15 మంది పై పోలీసులు అక్రమంగా కేసులు బనాయించడంతో అవి తప్పుడు కేసులు అని కొట్టివేయడం జరిగింది. కార్మికుల పక్షణా న్యాయవాది సిద్దిరాములుకు జడ్జికి తెలంగాణ బీడీ సీగార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో బీడీ కార్మికులందరికి వెయ్యి రూపాయల జీవన భృతి పింఛన్ ఇస్తామని కార్మిక ఓట్లతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరం గడిచిన అమలు చేయకపోవడంతో తెలంగాణ బీడీ సీగార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో దశల వారిగా ఆందోళన చేయడం జరిగిందన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించలేదన్నారు. 2014 డిసెంబర్ 18 న 44వ జాతీయ రహదారిపై రాష్ట్ర మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని నిలదీయడం జరిగింది. కార్మికులు నిలదీసినందున కార్మికులతో కలిసి తెలంగాణ బీడీ సీగార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగారపు ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి సదానందం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజలింగం, నాయకులు మోహన్, సాయిరెడ్డి, పోసాని, లింబాద్రి, బీడీ కార్మికులు దొంతుల లత, నిమ్మలబోయిన కళవతి, గాదారి భూ లక్ష్మీ, దుంపల సుమలత, శోభ, పద్మ తదితరుల పై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారు. 2014 సంవత్సరం నుంచి ఈ రోజు వరకు కోర్టుకు తీరిగారు.రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలపై ప్రజా పోరాటాలపై ఉద్యమకారులపై పోలీసు నిర్బందం మోపుతూ ప్రజల పక్షణ నిలిచిన వారిపై తప్పుడు కేసులు పెడుతుందనేది ఈ కోర్టు తీర్పు ద్వారా అర్థమవుతుందని రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన కార్మిక పోరాటాలను ఆపేది లేదని అన్నారు.

ఆంధ్రజ్యోతి

5

ఎల్లారెడ్డి

కామారెడ్డి । మంగళవారం 1 ఆగస్టు 2017

ఎల్లారెడ్డి । లింగంపేట్ । గాంధారి । నాగిరెడ్డిపేట

పాఠశాల ప్రహరీ కోసం ఎంఈవోకు వినతి

లింగంపేట : మండలంలోని మోతె ప్రాథమిక, ఉన్నతపాఠశాలలు ఒకే మైదానంలో నడుస్తున్నాయి. పాఠశాలలు గ్రామానికి దూరంలో ఉండడంతో పాటు పాఠశాలకు దారి, ప్రహరీ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్‌ఎంసీ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలకు వచ్చే దారి సరిగా లేక వర్షం కురిస్తే విద్యార్థులు బురదలో పడి గాయాలపాలవుతున్నారని వారు తెలిపారు. ప్రహరీ లేకపోవడంతో పాములు సంచరిస్తున్నాయని హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయిందని పాఠశాలకు రోడ్డు, ప్రహరీ నిర్మించాలని ఎంఈవోను కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు రామారావు తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

అర్హులందరికీ పంట రుణాల మంజూరు



రంజిత్ దాస్ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ సదాశివనగర్

ఆంధ్రజ్యోతి: ఖరీఫ్‌లో రైతులందరికి రుణాలు అందిస్తున్నారా? రుణం కోసం ఎలాంటి ధృవపత్రాలు అవసరం?

మేనేజర్:అర్హత ఉన్న ప్రతీ రైతుకు ఖరీఫ్ రుణాలు అందజేస్తున్నాం. అవసరం ఉన్న రైతు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పట్టాపాసు బుక్కు, పహనీ పొటోలతో మేనేజర్‌నే కలవాలి.

ఆంధ్రజ్యోతి: నాల్గో విడత రుణమాఫీ ఎంత లభించింది, ఏ విధంగా రైతులకు అందజేశారు?

మేనేజర్: నాల్గో విడత రుణమాఫీ రూ.3,57,39,636 లభించింది. దీన్ని రైతు వారిగా వారి ఖాతాల్లో జమ చేశాం.

ఆంధ్రజ్యోతి: నగదు అందడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి మీ సమాధానం ఏమిటి?

మేనేజర్: బ్యాంకులో నగదు కొరత ఉన్నది వాస్తవమే. రోజుకు రూ.10లక్షలు పై నుంచి పంపడం జరుగుతుంది. బ్యాంకుకి 150 నుంచి 200ల వరకు ఖాతాదారులు నగదు కోసం వస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయం రూ.10లక్షలను అందరికి పంచుతున్నాం.

ఆంధ్రజ్యోతి: బ్యాంకులో మధ్యవర్తుల ప్రమేయం ఉందని అంటున్నారు. దీనికి మీ సమాధానం ఏమిటి?

మేనేజర్: బ్యాంకులో దళారుల వ్యవస్థకు ఏలాంటి ఆస్కారం లేకుండా చేశాం. డిసెంబర్ నుంచి ఇప్పటివరకు పెండ్లిల కోసం, ఎమెర్జెన్సీ అవసరాలకు ఎవరు వచ్చినా నగదు అందజేశాం. ఏ అవసరానికైనా నేరుగా మేనేజర్‌ను కలువవచ్చు.

ఆంధ్రజ్యోతి: సామాన్యులకు నగదు ఇబ్బందులు తొలగాలంటే ఏం చేయాలి?

మేనేజర్: ప్రతీ ఖాతాదారుడు ఏటీఎం కార్డు తీసుకొని వాటి ద్వారానే లావాదేవీలు నిర్వహించాలి. పెద్ద వ్యాపారులు రోజు నగదును బ్యాంకుల్లో జమ చేయాలని సూచిస్తున్నాం.

- సదాశివనగర్ రూరల్


నేడు ఎమ్మెల్యే రాక

గాంధారి: నేడు గాంధారి మండలానికి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి వస్తున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ముకుందరావు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం అవరణలో హరితహారం కార్యక్రమంలోభాగంగా మొక్కలను నాటి తదుపరి అనంతరం దీపం పథకం పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.మండలంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని తెలిపారు.

ఉపాధ్యాయుల పాపం.. విద్యార్థులకు శాపం

● పది మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు మూత పడితే పరిస్థితి ఏమిటి ?

సదాశివనగర్ రూరల్: ఉపాధ్యాయులు చేసిన పాపానికి అనేక మంది విద్యార్థులు బలి కావాల్సి వస్తుంది. మారుమూల ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రాకపోవడం ఇష్టారాజ్యంగా వస్తూ వెళ్లడం, పాఠశాలలపై నిర్లక్ష్యం వహించడంతో పది మంది విద్యార్థుల వరకు ఉన్న పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడడానికి ప్రధాన కారకులుగా మారారు. మారుమూల ప్రాంతాలను ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయరనే నిర్లక్ష్యంతో పాఠశాలలు సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థులకు విద్య అందడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఆర్థికభారం మోస్తూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించవలసి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం 10 మంది, అంతకన్నా తక్కువ మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఇతర పాఠశాలల్లో విలీనం చేస్తామనే ప్రకటన వెలువడడంతో మండలంలోని అనేక పాఠశాలలు మూతపడితే తమ పిల్లల పరిస్థితి ఏమిటని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సజ్జానాయక్ తండాలో పది మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో, యాచారం తండా 11 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులతో, ముద్దోజివాడి 9 మంది విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడితో కొనసాగుతున్నాయి.వీటిని సమీపంలో ఉన్న పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రకటన వెలువడడంతో తమ పిల్లలు దూరం వెళ్లి చదువుకోవాల్సి వస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామం ముద్దోజివాడిలో 9 మందితో పాఠశాల కొనసాగుతుంది. వజ్జెపల్లి అనుబంధ గ్రామం గంటాడి తండాలో ఐదుగురు విద్యార్థులు,ఒక ఉపాధ్యాయురాలు ఉండడంతో ఇప్పటికే ఆ పాఠశాలను పక్కన ఉన్న వజ్జెపల్లి తండా పాఠశాలలో విలీనం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాలను మూసివేస్తే ఆ విద్యార్థులు సమీపంలోని అమర్లబండ గ్రామ పాఠశాలకు వెళ్లాలంటే మూడు కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లినా మధ్యలో వాగు దాటాల్సిన పరిస్థితి ఉంటుంది. ధర్మారావుపేట్‌కు వెళ్లాలంటే వాహనాల వసతి లేక విద్యార్థులు చదువుకు దూరం కావాల్సివస్తుందని వాపోతున్నారు.



ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడంతో శనివారం యాచారం తండాలో విద్యార్థులతో ప్రార్థన చేయిస్తున్న ఎంఈవో

సంక్షేమ ఫలాలు పేదలకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

ఎల్లారెడ్డి టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం దానున్న రోజుల్లో 75 వేల నుంచి 1లక్ష రూపాయలకు వరకు పెంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్లారెడ్డిలో లింగంపేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బీసీలకు 18, ఎస్సీలకు 05, ఎస్టీలకు 01, మైనార్టీలకు 02 అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ ఫలాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

హరితహారంతో అటవీ ప్రాంతాన్ని పెంచుదాం..

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారం పథకాన్ని విజయవంతం చేసి రాష్ట్రాన్ని దట్టమైన అటవీప్రాంతంగా మార్చుదామని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి కల్లుడిపో వద్ద సొసైటీ స్థలంలో, మార్కెట్ కమిటీ ఆవరణ తదితర ప్రాంతాలలో ఆయన హరితహారంలో పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్ రెడ్డి, ఎంపీపీ నక్క గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జడ్పీటీసీ సామెల్, వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, సర్పంచ్ పప్పు వెంకటేశం, ఎంపీటీసీలు రాజశేఖర్, రవిగౌడ్, రఫిక్, ఇన్‌చార్జి ఎమ్మార్వో వరలక్ష్మీ, ఎంపీడీవో సతీష్ రెడ్డి, గిర్దావార్ వెంకట్‌రెడ్డి, నేతలు విద్యాసాగర్, మొహిద్, నాగభూషణం, ప్యాలాల రాములు, సాయాగౌడ్, ప్రశాంత్ గౌడ్, ఈశ్వర్‌గౌడ్, తిరుపతి, అనీల్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

లింగంపేట : మండలంలోని ఎక్కపల్లితండాకు చెందిన కాంట్రాక్ట్ లాల్‌సింగ్ కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి రూ.4లక్షల చెక్కును అందజేశారు. లాల్ సింగ్ గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందగా అతని భార్య దేమీకి ట్రాన్స్‌కో అధికారులు రూ.4లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. ఈసందర్భంగా ఎక్కపల్లికి చెందిన కొందరు నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు మోహిద్, సక్రులతో పాటు నాయకులు ఉన్నారు.

అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

గాంధారి: గాంధారి గ్రామ పంచాయతీ పరిధిలోని గుడిమేట్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ లక్ష్మణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు అంగన్‌వాడీ సెంటర్‌లో సమయపాలన పాటించడంలేదని ఫిర్యాదు రావడంతో జేసీ ఆదేశానుసారం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశామన్నారు.

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు

ఎల్లారెడ్డి టౌన్ :డివిజన్ కేంద్రంలో సోమవారం చలో సిరిసిల్లాకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలను అడ్డుకున్న పోలీసులు నేతలని అడ్డుకొని ఎల్లారెడ్డి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ సిరిసిల్లా జిల్లాలోని నేరెళ్ల బాధితుల పరామార్శకు సంఘీభావంగా వస్తున్న మాజీ స్పీకర్ మీరా కుమారి బహిరంగ సభకు వెళ్తుంటే పోలీసులు అనుమతి లేదని చెప్పి అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. నేరెళ్ల ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం వారిని స్వంతపూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో కుడుముల సత్యం, పద్మ శ్రీకాంత్, ఇమ్రాన్, లింగం, ముజీబ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లింగంపేటలో..

లింగంపేట : మండలంలోని కాంగ్రెస్ నాయకులను సోమవారం అరెస్ట్‌చేసి స్టేషన్‌లో ఉంచారు. సిరిసిల్లలో జరిగే కాంగ్రెస్ బహిరంగసభకు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్‌చేశారు.అరెస్టయిన వారిలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి నరహరి, నాయకులు జమీల్, పాషా, సత్యనారాయణ, నర్సింలు,మల్లయ్య, సాయికుమార్, రాజు, యూసూఫ్ ప్రవీణ్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

గాంధారిలో..

గాంధారి: మండలంలోని కాంగ్రెస్ నాయకులను సోమవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. నెరెళ్ల ఘటనపై కాంగ్రెస్ నాయకులు తరలివెళ్తుంటే పోలీసులు అడ్డుకోని వారిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. నెరెళ్ల దళితులపై దాడులను చేసిన గుండాలపై చర్యలు చేపట్టకుండా పోలీసులు తమను ముందస్తుగా అరెస్టు చేయడం విడ్డురమన్నారు.అరెస్టయిన వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాలయ్య, లైన్ రమేష్, రెడ్డిరాజు ఉన్నారు.



లింగంపేట పోలీసు స్టేషన్ ఎదుట ఉన్న అరెస్టయిన కాంగ్రెస్ నేతలు

టీయూ సౌత్‌క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళన

భిక్కనూరు: మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఎదుట విద్యార్థులు సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము సెలవులపై వెళ్లె ముందు హాస్టల్ జూలై 3న పునః ప్రారంభం అవుతుందని చెప్పి ఇప్పటివరకు హాస్టల్‌ను ప్రారంభించడం లేదని వారు ఆరోపించారు. క్యాంపస్ అధికారులను హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని అడిగితే మెస్ చార్జీలు చెల్లిస్తేనే హాస్టల్‌ను ప్రారంభిస్తామని నిర్లక్ష్య సమాధానాలు చెబుతున్నారన్నారు.హాస్టల్ ప్రారంభించే వరకు క్యాంపస్ ఎదుటనే ఆందోళన కొనసాగిస్తామని వివరించారు.



సౌత్ క్యాంపస్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'

- క్రిష్ చెంగప్ప

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను

అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

పదవినోదం


ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

ఎట్టకేలకు చెరకు రైతుల రవాణా చార్జీలు

• 200మంది రైతులకు 40లక్షల రూపాయలు విడుదల

బోధన్: నిజాంషుగర్స్ కర్మాగారం రెండేళ్ల క్రితం మూతపడటంతో అప్పుడు కర్మాగారం పరిధిలోని చెరకును ఇతర కర్మాగారాలకు తరలించాలని రవాణా చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతులు చెరకును ఇతర కర్మాగారాలకు తరలించారు. కామారెడ్డి, మాగీ చక్కెర కర్మాగారాలకు రైతులు బోధన్ ప్రాంతం నుంచి చెరకు తరలించారు. 2015-16క్రషింగ్ సీజన్‌లో ఈ చెరకును రైతులు తరలించారు. రవాణా చార్జీలు రెండేళ్ల కాలంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతూ వచ్చారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం రవాణా చార్జీలను చెల్లిస్తూ నిధులను మంజూరు చేసింది. కామారెడ్డి కర్మాగారానికి చెరకును తరలించిన 51మంది రైతులకు 14.83లక్షల రూపాయలు, మాగీ చక్కెర కర్మాగారానికి చెరకును తరలించిన 131 మంది రైతులకు 24.84లక్షల రూపాయలు విడుదల చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన రవాణా చార్జీలతో 200 మంది చెరకు రైతులకు మేలు జరిగింది. 40లక్షల రూపాయల వరకు రవాణా చార్జీలు విడుదలయ్యాయి.

ఐసీడీఎస్ అధికారులకు శిశువు అప్పగింత

ఇందూరు: నగరంలోని బస్టాండ్ ప్రాంతంలో వదిలి వెళ్లిన శిశువును 1వ టౌన్ పోలీసులు ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. సోమవారం బస్టాండ్ ప్రాంతంలోని మనోరమ ఆస్పత్రి ఎదురుగా ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు 3 నెలల శిశువును వదిలి వెళ్లారని డీసీపీవో చైతన్య కులకర్ణి తెలిపారు. స్థానికుల సమాచారంతో 1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని శిశువును శిశుగృహకు సంరక్షణ నిమిత్తం అప్పగించారన్నారు. శిశువు సంబంధికులు జిల్లా సంక్షేమాధికారిని సంప్రదించాలని కోరారు. బాలిక ఆరోగ్యవంతంగా ఉందని తెలిపారు.



శిశువును ఐసీడీఎస్ అధికారికి అప్పగిస్తున్న దృశ్యం

లెదర్ పార్క్‌కు మహర్దశ!

• త్వరలో ఆర్మూర్‌లో ఐఐడీ సెంటర్ ఏర్పాటు • ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు

ఆర్మూర్ : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని లెదర్ పార్క్‌కు మహర్దశ వచ్చింది. 15 ఏళ్లుగా వృథాగా ఉన్న పార్క్ ఎట్టకేలకు వినియోగంలోకి రానుంది. ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కృషి మేరకు ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం రూ. 740.07 లక్షల గ్రాంటు అందజేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 260.80 లక్షలు కంట్రిబ్యూషన్ ఇస్తుంది. దీనికి సంబంధించిన జీవో 44 సోమవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.

రాష్ట్రంలోనే మొదటి సెంటర్..

రాష్ట్రంలో మొదటి ఐఐడీ సెంటర్ ఏర్పాటు కాబోతుంది. గతంలో 9 లెదర్‌పార్క్‌లు మంజూరైనా వృథాగా ఉన్నాయి. అందులో ఆర్మూర్‌కే మొదటి మోక్షం లభించింది. టీడీపీ ప్రభుత్వ హాయంలో 2003లో ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 18 లెదర్ పార్క్‌లు ఉమ్మడి రాష్ట్రానికి మంజూరయ్యాయి. రాష్ట్రంలోని ఆర్మూర్, హైదరాబాద్, వరంగల్, మల్లెమడుగు, (ఖమ్మం) దండెపల్లి (నల్గొండ), దుద్దెడ (మెదక్) ఆదిలాబాద్, రుక్మాపూర్ (కరీంనగర్), ఇసుకుంట (మహబూబ్‌నగర్)లలో లెదర్‌పార్క్‌లు ఏర్పాటు చేశారు. ఆర్మూర్‌లో ఆగస్టు 20న శంకుస్థాపన చేశారు. వీటిని ఎలా ప్రారంభించారో అలాగే వదిలేశారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పించకపోయారు. మంజూరైనా పార్కులన్నీ నిరుపయోగంగా మారాయి. ఇందులో మొదటిగా ఆర్మూర్ లోనే ఐఐడీ సెంటర్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఆర్మూర్‌లో లెదర్ పార్క్‌ను జిరాయత్ నగర్‌లోని యానం గుట్టవద్ద ఏర్పాటు చేశారు. దీనికి 28 ఎకరాల భూమిని కేటాయించారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

SC Dev. Dept – Administrative sanction for setting up of Industrial Infrastructural Development Center at Armoor, Nizamabad District under Micro and Small Enterprises – release of an amount of Rs.2.61 crores by way of re-appropriation from the savings of SC Finance Corporation Limited to avail the GOI grant of Rs.7.40 crores - Accorded - Orders – Issued.

SCHEDULED CASTES DEVELOPMENT (SCP) DEPARTMENT

G.O.Ms.No:44 — Dated:31.07.2017. Read:-

The VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad, Lr. No. LIDCAP /Pro/MSE-CDP/IIDSC-Armoor/2011-12/Vol-III, dt.28.03.2016 & 03.08.2016.

ORDER:

In the reference read above, the VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad has stated that the Development Commissioner (DC), Micro Small Medium Enterprises Department (MSME), New Delhi in its 35th Steering Committee Meeting held on 15.01.2014 has accorded final of the project for setting up of Industrial Infrastructure Development Center (IIDC) at Armoor (V), Nizamabad District under Micro & Small Enterprises-Cluster Development Programme (MSE- CDP) of Government of India. He has also stated that the Development Commissioner (DC), Micro Small Medium Enterprises Department (MSME), GOI has issued the sanctioned letter approving the project and the Project Cost of the IID Center at Armoor is Rs.1000.87 Lakhs. Government of India grant is Rs.740.07 Lakhs and State Government contribution is of Rs.260.80 lakhs. (or say Rs.261 lakhs).

2. The VC & MD, Telangana State Leather Industries Promotion Corpn. Ltd, Hyderabad has further stated that the Development Commissioner, MSME Department has stated that, funds will be released on reimbursement or matching share basis. 1st instalment of GOI Grant will be released after the proportionate State [illegible]

ప్రభుత్వం జారీ చేసిన జీవో

యువతకు ఉపాధి..

ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల ఎస్సీ యువకు అవకాశం ఉపాధి అవకాశం లభించనుంది. ఇక్కడ చర్మ ఉత్పత్తులైన చెప్పులు, బ్యాగుల తయారీలో శిక్షణ ఇస్తారు. అంతేగాక అవి తయారు చేయడానికి సౌకర్యం కల్పిస్తారు. ఔత్సాహికులు అదే ప్రాంగణంలో తయారు సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక్కడే ప్రత్యాక్షంగా , పరోక్షంగా ఉపాధి లభిస్తుండడంతో రాష్ట్రం నుంచి విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వలసలు తగ్గే అవకాశం ఉంటుంది.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృషి..

లెదర్ పార్క్‌కు నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృషి ఎంతో ఉంది. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి లెదర్ పార్క్ మీదే దృష్టి పెట్టారు. పరిశ్రమల శాఖ కేటీఆర్‌తో జీవన్‌రెడ్డికి మంచి సంబంధాలు ఉండడంతో మొదటి ఐఐడీసిని ఆర్మూర్‌కు కేటాయించారు. గతంలో హైదరాబాద్ నుంచి పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులను పంపారు. లిడ్‌క్యాప్ ఎండి వి. చిన్న మధ్యతరహా పరిశ్రమల సంచాలకుడు అరవింద్ ఇతర అధికారులు ఆర్మూర్‌కు వచ్చి లెదర్ పార్కును పరిశీలించి వెళ్లారు. ఎట్టకేలకు ఆర్మూర్ లెదర్ పార్క్‌కు నిధులు మంజూరు కావడం పట్ల ఎస్సీ యువకులు, టీఆర్ఎస్ నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణికి 38 వినతులు

• వినతులు స్వీకరించిన నిజామాబాద్ కలెక్టర్ యోగిత

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 వినతులు వచ్చాయి. కలెక్టర్ యోగితారాణా, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ యోగితారాణా

ప్రైవేటు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి..

ఇటీవల పీడీఎస్‌యూ నిర్వహించిన సర్వేలో ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీ కొనసాగుతుందని, మౌలిక వసతులు కల్పించడం లేదని ఆరోపిస్తూ పీడీఎస్‌యూ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరిత, అన్వేష్, నగర కమిటీ నాయకులు సౌందర్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వీధి అమ్మకందారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి..

నగరంలో వీధి అమ్మకందారుల నుంచి గుర్తింపు కార్డుల కొరకు ప్రత్యేక దరఖాస్తులు ఇచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ గుర్తింపు కార్డులు లేక వీధి అమ్మకందారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మెప్మాద్వారా అమ్మకం దారులకు రుణాలు ఇవ్వాలని, ప్రత్యేక స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, పాషా, శివకుమార్, జెల్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

జిల్లాలో భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కొత్తగా లేబర్ ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కట్టాలంటే బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారని, కార్మికులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాల వారీగా వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కల్లెడ గంగాధర్, తదితరులు ఉన్నారు.

బీడీ కార్మికులకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఇవ్వాలి..

బీడీ పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది బీడీ కార్మికులు జీవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీఎస్‌టీ పన్ను వల్ల కార్మికుల ఉపాధి దెబ్బతీసే అవకాశం ఉందని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూర్జహాన్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఆర్మూర్ మున్సిపల్ సర్వసభ సమావేశంలో

అదనపు అంశంగా షాపింగ్ కాంప్లెక్స్ అద్దె పెంపు

ఆర్మూర్ : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీకి చెందిన పంత్‌రోడ్‌లోని షాపింగ్ కాంప్లెక్స్ అద్దె పెంపు విషయమై ఎట్టకేలకు మున్సిపల్ సమావేశంలో చర్చించారు. కానీ అద్దెపెంపు విషయమై తిరకాసుపెట్టారు. మున్సిపాలటీకి ఆదాయం పెంచేలా నిర్ణయం తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మున్సిపల్ సర్వసభ సమావేశం సోమవారం ఛైర్‌పర్సన్ స్వాతిసింగ్ అధ్యక్షతన జరిగింది. 42 అంశాలు ఎజెండాలో ఉన్నప్పటికీ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెపెంపు అంశం లేదు. లీజు కాలపరిమితి 2015 అక్టోబరు 31న ముగిసింది. అప్పటి నుంచి పెంపు నిర్ణయం తీసుకోవడం లేదని, ఫలితంగా ప్రతీనెల లక్ష రూపాయలకు పైగా మున్సిపాలిటీ ఆదాయం కోల్పోతోందని 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ఎండగట్టింది. దీంతో మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ అద్దెపెంపును అదనపు అంశంగా మున్సిపల్ సమావేశంలో పెట్టారు. చుట్టు పక్కల ఏడువేల రూపాయల అద్దెమాత్రమే ఉందని పేర్కొనడం విస్మయం కలిగిస్తోంది. చుట్టుపక్కల రూ. 10 వేలపైగానే అద్దె ఉంది.

బహిరంగ వేలం వేస్తేనే మేలు..

పురపాలక సంఘాల దుకాణ సముదాయాల లీజు 25 సంవత్సరాలు పూర్తయితే బహిరంగా వేలం ద్వారా లీజుకు ఇవ్వాలని 2011 మార్చి 30న హైకోర్టు ఉత్తర్వు (నెం 120) జారీ చేసింది. పంత్‌రోడ్‌లోని దుకాణ సముదాయం లీజు 2015 అక్టోబరు 31 వ తేదీకి 36 సంవత్సరాలైంది. దీనిని 1979 లో నిర్మించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కచ్చితంగా బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వాలి. ఒపెన్ టెండర్ వేసి లీజుకు ఇవ్వాలని తీర్మానిస్తే బాగుండేది. కానీ ప్రస్తుతం ఉన్న అద్దెపై 33.3 శాతం పెంచడం, లేదా చుట్టుపక్కల రూ. ఏడువేలు అద్దె ఉందని తెరమీదకు తెచ్చి క్లారిఫికేషన్ కోసం సీడీఏంఎకు పంపాలని నిర్ణయించారు. ఈ రెండు కూడా దుకాణాదారులకు మేలు చేసి, మున్సిపాలిటీ ఆదాయానికి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న అద్దెపై 33.3 శాతం పెంచితే రూ. 2933 మాత్రమే అవుతుంది. ప్రస్తుతం ఒక్కొ దుకాణానికి రూ. 2200 మాత్రమే ఉంది. ఒక్క దుకాణానికి మాత్రమే రూ. మూడువేలు ఉంది. 33.3 శాతం పెంచితే రూ. 2,933 అవుతుంది. ఇంత తక్కువ అద్దె ఆర్మూర్‌లో ఎక్కడా లేదు. గత పాలకవర్గం కూడా మున్సిపల్ ఆదాయానికి గండికొట్టింది. సమావేశంలో తీర్మానించిన రూ. నాలుగు వేలు వసూలు చేయకుండా రూ. 2,200 మాత్రమే వసూలు చేసింది. ప్రస్తుతం పాలకవర్గం కూడా పెంచడం లేదు.

బహిరంగ వేలం వేయాలి: మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌ల డిమాండ్

బహిరంగా వేలం వేసి షాపింగ్ కాంప్టెక్స్ లీజుకు ఇవ్వాలని టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌లు నరసింహారెడ్డి, ద్యాగ ఉదయ్ , మహమూద్ అలీ, కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీదేవి డిమాండ్ చేశారు. మున్సిపల్ సమావేశం అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ వేలం వేస్తేనే మున్సిపల్ ఆదాయం పెరుగుతుందన్నారు. బహిరంగ వేలం వేయాలని తీర్మానించాలని తాము పట్టుబట్టామని, అధికార పార్టీ సభ్యుల మోజారీటీ ఉండడం వల్ల బహిరంగ వేలానికి తీర్మానించలేదన్నారు. తక్కువ అద్దెపెంచడానికి కొంతమందికి ముడుపులు ముట్టాయని బీజేపీ కౌన్సిలర్ ద్యాగ ఉదయ్ ఆరోపించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మున్సిపాలిటీ మీద దృష్టి పెటాలని కౌన్సిలర్ శ్రీదేవి కోరారు.

8న స్థాయీ సంఘ సమావేశం

ఖిల్లా: జులై 17న జరగాల్సిన స్థాయీ సంఘ సమావేశాన్ని ఈనెల 8న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ తెలిపారు. 8న ఉదయం 11గంటలకు గ్రామీణాభివృద్ధి, మధ్యాహ్నం 2గంటలకు వ్యవసాయశాఖపై సమీక్ష ఉంటుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ దఫేదర్‌రాజు అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ సమీక్షలకు సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సింగూరు జలాలు విడుదలయ్యేనా?

- నిజాంసాగర్‌లో అడుగంటుతున్న నీరు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు


సింగూర్ ప్రాజెక్టు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: సింగూర్ జలాలు ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తుందోనని ఉభయ జిల్లాల రైతులు ఆశగా ఎదురు చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో వేసిన పంటలకు నీరెలా అందుతుందోనని రైతుల్లో ఆందోళన నెలకొంటుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తునప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వర్షపు నీరు రాలేదు. ప్రస్తుతం నిజాంసాగర్‌లో ఉన్న నీరు అడుగంటుతుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంటుంది. ప్రాజెక్టు నుంచి సాగు నీరు వస్తుందనే భరోసాతో ఆయకట్టు కింద ఇప్పటికే రైతులు వేల ఎకరాల్లో వరి నాట్లు వేస్తున్నారు. కానీ నిజాంసాగర్ ప్రాజెక్టులో మాత్రం సాగుకు అవసరమై సరిపడ నీరు లేకపోయింది. దీంతో ఆయకట్టు రైతులు సింగూర్ జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికే ఆయకట్టు కింద ఉన్న కొన్ని మండలాల రైతుల సింగూర్ జలాలను విడుదల చేయాలని ఆందోళన బాట పడుతున్నారు. సింగూర్ నుంచి 5 టీఎంసీల నీటిని నిజాంసాగర్‌కు వదిలితేనే ఉభయ జిల్లాల్లో ఈ ఖరీఫ్ గట్టెకే పరిస్థితులు కనబడడం లేదు. జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలిగజేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సింగూర్ జలాలు విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నిజాంసాగర్ ఆయకట్టు పై తీవ్ర ప్రభావం..

సింగూర్ జలాలను ప్రభుత్వం నిజాంసాగర్‌కు వదలకుంటే ఆయకట్టుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ ఆయకట్టు కింద పంటలు సాగు అయితే రైతుల ఇంట సిరుల పంట కురుస్తుంది. ఈ ఆయకట్టు కింద ప్రధానంగా వరి పంటలను రైతులు అధిక మొత్తంలో సాగు చేస్తుంటారు. ఆయకట్టు కింద బోరుబావుల సౌకర్యం ఉండడంతో ఈ నీటితో రైతులు వరి నాళ్లు పోసుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో ఆయకట్టు కింద లక్ష ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మరి కొన్ని వేల ఎకరాల్లో వరి వేసేందుకు సిద్దంగా ఉన్నారు. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నామ మాత్రంగా జల్లడపగుతున్నప్పటికీ భూగర్భ జలాలు పెరగడం లేదు. బోరు బావుల నుంచి అంతం మాత్రంగానే నీరు వస్తోంది. వర్షాలు ఇదే తీరులో కురిస్తే మరో 15 రోజుల తర్వాత బోరు బావుల నుంచి కూడా నీరు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో సింగూర్ జలాలను వదిలితే నిజాంసాగర్ నుంచి కాలువల ద్వారా నీటి విడుదల చేస్తే ఆయకట్టుకు నీరు అందడంతో పాటు భూగర్భలాలు పెరిగి బోరు బావుల నుంచి కూడా నీరు సమృద్ధిగా వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. సింగూర్ నుంచి నీరు వదలకుండా ప్రస్తుతం కురుస్తున్నట్లే అరకోర వర్షాలు పడితే మాత్రం ఇదివరకే సాగైన ఆయకట్టుతో పాటు లక్ష ఎకరాల్లో నాటు వేసేందుకు విలుగా సాగు చేసిన వారి సాగుపై తీవ్ర ప్రభావం పడనుంది. సింగూర్ జలాలు వదలకుటే నిజాంసాగర్ ఆయకట్టు కింద 2.8 లక్షల ఎకరాల పంటల సాగు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారనుంది.

రైతుల ఆందోళన..

వర్షభావ పరిస్థితుల వల్ల నిజాంసాగర్‌లోకి నీరు రాకపోవడం, ఎగువ ప్రాంతమైన కర్నాటకలోని వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి నీరు రాలేకపోతుంది. నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్ముకొని ఉమ్మడి జిల్లాల ఆయకట్టు రైతులు లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. ప్రధానంగా బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, రుద్రూర్, కోటగిరి, బోధన్ తదితర మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు సింగూర్ జలాల కోసం రోడ్డెక్కి రాస్తారోకోలు చేస్తున్నారు. సింగూర్‌లో ప్రస్తుతం సమృద్ధిగా నీరు ఉండడంతో వాట కింద రావాల్సిన 8 టీఎంసీల నీటికి బదులు 5 టీఎంసీల నీటిని నిజాంసాగర్‌కు వదలాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నీటిని జూలైలోనే విడుదల చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటు వర్షాలు పడక, అటూ సింగూర్ జలాలు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సింగూర్ నీళ్లు వస్తేనే ఖరీఫ్ గట్టేకే పరిస్థితి..

నిజాంసాగర్‌లో ప్రస్తుతం 1.352 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సింగూర్ జలాశయంలో 18.5 టీఎంసీల నీరు ఉంది. జీవో నెంబర్ 93 ప్రకారం సింగూర్ నుంచి జూలైలో 8.5 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. ప్రస్తుతం 5 టీఎంసీల నీరు ప్రభుత్వం సింగూర్ నుంచి నిజాంసాగర్‌కు విడుదల చేస్తే ఆయకట్టు గట్టెకే పరిస్థితి నెలకొంది. సింగూర్ నుంచి ఐదు టీఎంసీల నీటిని వదిలితే వృథాగా ఒక్క టీఎంసీ పోయినప్పటికీ మిగిలిన 4 టీఎంసీల నీరు నిజాంసాగర్‌లోకి చేరుతుంది. ఈ నీరు సెప్టెంబరు వరకు సరిపోతుంది. అక్టోబర్‌లో వర్షాలు కురిస్తే జలాశయల్లోకి నీరు చేరితే సాఫీగా పంట చేతికి వస్తోంది. ఒక వేళ వర్షభావ పరిస్థితులు తలెత్తితే మిగిలిన 3.5 టీఎంసీల నీటిని విడుదల చేయించుకుంటే ఆయకట్టు పంటలు చేతుకొచ్చే అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

రెవెన్యూ సమస్యలకు చెక్!

- కామారెడ్డి జిల్లాలో రైతుల వద్దకు వెళ్లి భూ సమస్యలను తెలుసుకుంటున్న రెవెన్యూ అధికారులు

కామారెడ్డి: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం కామారెడ్డి జిల్లాలో నడుముబిగించింది. దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చెక్ పెట్టెందుకు రెవెన్యూ అధికారులు రైతుల ముంగిటకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం రైతుల ఇబ్బందులను తొలగించే దిశగా ముందడుగు వేసింది. ఇందు కోసం తహసీల్దార్, రెవెన్యూ కార్యదర్శి, ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి బృందంగా గ్రామాల బాట పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని సందర్శించి అక్కడి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కార్యాచరణను జిల్లాలో మొదలు పెట్టారు. రెవెన్యూ సదస్సుల పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కలెక్టర్ సత్యనారాయణ గత నెల 21న బాన్సువాడ మండలంలో శ్రీకారం చుట్టారు. దీంతో అన్ని మండలాల్లో ఇప్పుడు రెవెన్యూ యంత్రాంగం గ్రామ రెవెన్యూ సదస్సుల పేరిట నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలు ఏయే సమస్యలను పరిష్కరించుకోవాలో రైతులకు వివరిస్తున్నారు. రైతుల సమక్షంలోనే భూ రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నారు. దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలకు చెక్ పెట్టెందుకు జిల్లాలోని రెవెన్యూ యంత్రాంగం సంసిద్ధమై గ్రామాల బాట పట్టారు.

రెవెన్యూ సదస్సుల పేరిట సమావేశాలు

జిల్లాలో రెవెన్యూ సదస్సుల పేరిట రెవెన్యూ అధికారులు రైతుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి భూ రికార్డులను రైతుల సమక్షంలో పరిశీలిస్తున్నారు. పట్టాలు, టైటిల్, డీడీలలో ఎమైన తప్పులు ఉన్నాయా అనే విషయాన్ని సరిపోల్చుకుంటున్నారు. తొలుత గ్రామంలోని రైతులు, వారు సాగు చేస్తున్న భూమి వివరాలను సదస్సులో చదివి వినిపిస్తున్నారు. ఎవైన అభ్యంతరాలు ఉంటే అప్పుడే ఆర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. పహానీలో ఉన్న పేర్లు, సాగు విస్తీర్ణం వంటి విషాయాలను రైతులకు తెలియజేస్తున్నారు. తల్లిదండ్రుల పేరిట ఉన్న భూములను వారసులకు బదలాయింపు చేయడం, పట్టా, టైటిల్‌డీడ్‌లలో సవరణలు ఉంటే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. భూ వ్యవహారానికి సంబంధించిన ప్రతీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా సవరణాలకు మీ సేవలో ఎలా దరఖాస్తు చేయాలి? ఏయే పత్రాలు జత చేయాలనేది వివరిస్తున్నారు. గత మార్చిలోనే రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో వాటిని నిర్వహణకు మండల స్థాయిలోనూ అధికారులు అంతగా దృష్టి సారించలేదు. తాజాగా స దస్సుల నిర్వహనతో రైతులకు మేలు జరగనుంది. రైతులందరికీ రుణాలు ఇస్తున్నారా? లేదా? అన్నది కూడా ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భూమి ఉన్న ప్రతీ వ్యక్తికి రుణం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఒక్కోగ్రామం ఎంపిక..

ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలోని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది గుర్తిస్తున్నారు. సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్ని భూ సమస్యలను తెలుసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల వారీగా షెడ్యూల్ వేసుకొని ప్రతీ గ్రామంలో సదస్సు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణను రూపొందించనున్నారు.

రైతులకు మేలు..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో అధికంగా రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. ఆ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహన ఒకటే మార్గమని అధికారులు భావిస్తున్నారు. తొలి ప్రయత్నంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుంటే ఎంతో మేలు జరగనుంది.

జిల్లాలోనే నిజాంసాగర్ ఆదర్శం: కలెక్టర్

నిజాంసాగర్: మూడో విడత హరితహార కార్యక్రమంలో నిజాంసాగర్ ఆదర్శం అని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం నిజాంసాగర్ మండల పరిధిలోని 17మంది గ్రామపంచాయతీ సర్పంచులను కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం మూడో విడత కార్యక్రమం ప్రారంభంలో వంద శాతం మొక్కలు నాటిన ఒడ్డెపల్లి సర్పంచ్ గోడల రేఖరామును జిల్లా కలెక్టర్ సన్మానించిన విషయం పాఠకులకు విధితమే. హరితహారం కార్యక్రమాన్ని మండలంలోని 17 గ్రామపంచాయతీలలో 7లక్షల మొక్కలు నాటి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. ఉపాధి హామీ కింద గుంతలు తవ్వడంతో మొక్కలు నాటిన ఉపాధి హామీ కూలీలకు జిల్లాలోనే మొదటి మండలంగా 2లక్షల 75వేల రూ.లను అందజేసి, హరితహారం కార్యక్రమంలోనే మొట్ట మొదటిస్థానాన్ని ఆక్రమించుకున్నందుకు ఆయన ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా 17మంది గ్రామపంచాయతీ సర్పంచులకు హరితహార ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సత్తయ్య, ఉపాధి హామీ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీపీ సునంధాగంగారెడ్డి, ఎంపీడీవో రాములు నాయక్, ఏపీవో సుదర్శన్, సర్పంచులు క్షేత్రసహాయకులు ఉన్నారు.



ప్రశంస పత్రాలు అందుకున్న మండలంలోని సర్పంచులు వీరే..

జరదేఖో


సాలూర చెక్‌పోస్టులోని టీఎస్ఎండీసీ కౌంటర్

టీఎస్ఎండీసీ.. జాన్తా నహీ!

- సాలూర చెక్‌పోస్టులో టీఎస్ఎండీసీ సిబ్బందిపై ఒత్తిళ్లపర్వం
- తమ వాహనాలు ఆపొద్దంటూ కొందరు నేతల హుకూం
- అడకత్తెరలో పోకచెక్కల టీఎస్ఎండీసీ సిబ్బంది విధులు

బోధన్: బోధన్ మండలం సాలూర అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులో ప్రభుత్వం టీఎస్ఎండీసీ కౌంటర్‌ను ఏర్పాటు చేయగా ఇక్కడ పని చేసే సిబ్బందిపై ఒత్తిళ్ల పర్వం కొనసాగుతోంది. మా ఇసుక టిప్పర్లనే ఆపపుతారా..? అంటూ కొందరు నేతలు టీఎస్ఎండీసీ సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారు. టీఎస్ఎండీసీ కౌంటర్‌లో తమ ఇసుక వాహనాలను ఆపొద్దని, తాము డబ్బులు చెల్లించబోమని తెగేసి చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర క్వారీల నుంచి ఇసుకతో వచ్చే వాహనాలను ఊరికే వదలకుండా టీఎస్ఎండీసీకి పన్ను వసూలు చేసేందుకు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు టీఎస్ఎండీసీ కౌంటర్‌ను ఏర్పాటు చేయగా కిందిస్థాయిలో అధికార పార్టీ నేతలు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. తమ వాహనాలను టీఎస్ఎండీసీ కౌంటర్‌లో ఎలా ఆపుతారంటూ తాము ఎలాంటి పన్నులు చెల్లించబోమని సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాలూర చెక్‌పోస్టులో టీఎస్ఎండీసీ కౌంటర్‌లో పని చేసే సిబ్బంది పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కగా మారింది. టీఎస్ఎండీసీ కౌంటర్‌లో పన్నులు చెల్లించకుండా అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా కొనసాగుతోందని ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూశాఖ కిందిస్థాయి అధికారులతో తనిఖీలు చేపట్టగా ఒకేరోజు ఏడు ఇసుక టిప్పర్లు పట్టుబడ్డాయి. ఈ ఏడు ఇసుక టిప్పర్లు రోజుకు ఒకేసారి టీఎస్ఎండీసీ కౌంటర్‌లో పన్ను చెల్లించి రోజంత ఒకే అనుమతిపత్రంతో ఇసుక రవాణాకు పాల్పడుతున్నట్లు అధికారుల తనిఖీల్లో తేట తెల్లమైంది. ఈ నేపథ్యంలో టీఎస్ఎండీసీ కౌంటర్‌లో పని చేస్తున్న సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు కఠినంగా వ్యవహరించాలన్న కోణంలో ముందుకు వెళ్తే తమ వాహనాలనే ఆపుతారా తాము ఎలాంటి పన్నులు చెల్లించే ప్రసక్తే లేదంటూ కొందరు నేతలు ఒత్తిళ్లను పెంచేస్తున్నారు. ఒకరిద్దరు నేతలైతే మరో అడుగు ముందుకేసి తాము అధికార పార్టీ నేతలమంటూ తమ వాహనాలు ఎలా ఆపుతారో చూస్తామంటూ తీవ్రస్థాయిలో ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో టీఎస్ఎండీసీ కౌంటర్‌లో ఏ వాహనాలను ఆపాలి, ఏ వాహనాలను ఆపకూడదో కూడా సిబ్బందికి అంతుచిక్కడం లేదు. టీఎస్ ఎండీసీ ఉన్నతాధికారులు సైతం ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కఠినంగా వ్యవహరిస్తే తప్ప సాలూర చెక్‌పోస్టులో టీఎస్ఎండీసీ కౌంటర్ పార దర్శకంగా కొనసాగే పరిస్థితులు కనిపించడం లేదు. మహారాష్ట్ర ఇసుక క్వారీల నుంచి నిత్యం బోధన్, నిజామాబాద్‌కు చెందిన టిప్పర్లు ఇసుకను రవాణా చేస్తున్నాయి. మహారాష్ట్ర క్వారీల నుంచి ఇసుకను తీసుకువచ్చే టిప్పర్లు టీఎస్ఎండీసీ కౌంటర్‌లో తప్పనిసరిగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఇసుక రవాణాకు పాల్పడుతున్న టిప్పర్లు, ఇతర వాహనాలన్నీ స్థానిక నేతలవి కావడంతో వారు టీఎస్ఎండీసీ క్వారీ సిబ్బందిపై స్వారీ చేస్తున్నారు. మహారాష్ట్ర క్వారీల నుంచి చెక్‌పోస్టు వద్ద ఇసుక టిప్పర్ రాగానే టిప్పర్ యజమానులు స్థానిక నేతలు అక్కడికి చేరుకుని ఇవి తమ వాహనాలేనంటూ.. వీటికి ఎలాంటి పన్నులూ ఉండవంటూ డబ్బులు చెల్లించేది లేదంటూ ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. రోజుకు ఇలా 50నుంచి 100టిప్పర్లు టీఎస్ఎండీసీలో నయాపైసా పన్ను చెల్లించకుండా ఇసుక రవాణా కొనసాగిస్తున్నాయి. స్థానిక నేతలు ఈ వ్యవహారంలో టీఎస్ఎండీసీ సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెంచుతుండటం సిబ్బంది పనికి ఆటంకాలు కలిగిస్తోంది. ఒకేరోజు రెవెన్యూ అధికారుల తనిఖీలలో రెండు, మూడు గంటల వ్యవధిలో ఏడు ఇసుక టిప్పర్లు టీఎస్ఎండీసీకి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడుతూ చిక్కాయంటే నిత్యం ఎన్ని ఇసుక టిప్పర్లు టీఎస్ఎండీసీ కౌంటర్‌కు ఎగనామం పెట్టి ఇసుక రవాణాకు పాల్పడుతున్నాయో చెప్పనక్కర్లేదు. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం పెంచేందుకే టీఎస్ఎండీసీ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తే కిందిస్థాయిలో కొందరు నేతలు అదే లక్ష్యానికి గండికొడుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపాల్సిఉంది. లేనట్లయితే టీఎస్ఎండీసీ కౌంటర్ లక్ష్యం నీరుగారే ప్రమాదముంది. సిబ్బంది సైతం ఇక్కడ విధులు నిర్వహించే పరిస్థితులు కూడా ముస్ముందు ఉండే అవకాశాలు లేవు.

రైతు సమాచారం

రైతు నేస్తాలు..

- వానపాములు, సాలె పురుగులతో పంట పొలాలకు రక్ష
- జీవామృతంతో అధిక దిగుబడి




నిజామాబాద్ : పాములు, వానపాములు, సాలె పురుగులు, చీమలు.. హానికారకమైనవిగా భావిస్తుంటాం. కానీ ఇవి రైతులకు పంటల దిగుబడిలో ఎంతో మేలు చేస్తాయి. పాములు, వానపాములు, సాలె పురుగులు, చీమలను రైతు మిత్రులుగా పేర్కొనవచ్చు. ఇవి పంటలకు తెగుళ్లు ఆశించకుండా కాపాడతాయి. రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందులు పిచికారి చేస్తుంటారు. కానీ వీటితో అనారోగ్యకరమైన పంట ఉత్పత్తి అవుతోంది. పంట పొలాలకు సహజ రక్షణగా ఉంటున్న కొన్ని జీవులను రైతులు చేజేతులా నాశనం చేస్తున్నారు. విచక్షణా రహితంగా పురుగుమందులు వేస్తుండడంతో ఇవి చనిపోతున్నాయి.

● రసాయన ఎరువులతో చేటు

రైతులు పండిన పంటలో ముందుగా వరి కంకులు ఏరి ఇళ్ల ముందర గుమ్మాలకు వేలాడదీస్తుంటారు. ప్రకృతినే నమ్ముకొని సేద్యం చేస్తున్న రైతులు పక్షలకు ఆహారంగా మొట్టమొదట పండే ధాన్యాన్ని అందిస్తారు. ప్రకృతిని ఎంతో ప్రేమిస్తున్న రైతులు తమ పంట పొలాల్లో మాత్రం విచక్షణారహితంగా ఎకరాకు నాలుగు నుంచి ఆరు బస్తాల రసాయన ఎరువులను, పురుగు మందులను వినియోగిస్తున్నారు. దీంతో భూమి ఆమ్ల, క్షార గుణాల్లో మార్పు చెందుతుంది. దీంతో పంట దిగుబడి తగ్గడంతో పాటు పలు రకాల తెగుళ్ల పంటలకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది.

● జీవామృతం..

పురుగుల మందు నివారణకు ప్రకృతి సిద్ధంగా లభించే వాటితో జీవామృతం తయారు చేసుకొని వినియోగించుకోవచ్చు. ఆవుపేడ, మూత్రం, జిల్లెడు ఆకుల మిశ్రమాన్ని 40 రోజుల వరకు మురగబెట్టాలి. ఇలా మురగబెట్టిన దానిని గోనెసంచిలో వ డబెట్టాలి. ఇదే జీవామృతంగా తయారై పంటలకు పిచికారి చేస్తే పంటలకు ఆశించే పురుగులు నివారిస్తాయి.



● వానపాములు..

వానపాములు వ్యవసాయ భూముల్లోని వ్యర్థాలను తింటుంది. ఇవి విసర్జించే పదార్థంతో పొలాలకు బలం చేకూరుతుంది. దీంతో పొలాల్లో నేల గుల్లబారి వరి నార్లకు గాలి బాగా లభిస్తుంది. గాలి సమృద్ధిగా లభించడంతో వరి పంట ఏపుగా పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది.

● సాలెపురుగు



సాలెపురుగులు పంటలపై విస్తారంగా కనిపిస్తుంటాయి. ఇవి నోటి నుంచి స్రవించిన దారాలతో గూల్లు అల్లుతాయి. పంటలకు హాని కలిగించే పురుగులు, దోమలు ఈ గూళ్లలో చిక్కుకుంటాయి. ఇలా చిక్కుకున్న వాటిని సాలెపురుగు తింటుంది. దీంతో పంటలకు చీడపురుగులు వ్యాప్తిచెందే ఆస్కారం ఉండదు.

● చీమలు..




పంటపొలాల్లో మొక్కల పై చీమలు తిరుగాడుతూ కనిపిస్తుంటాయి. మొక్కల పై ఉన్న చిన్న పురుగులు, వాటి గుడ్లను ఈ చీమలు తింటూ పంటలను కాపాడుతూ ఉంటాయి.

● పాములు..

పాములను చూస్తే మనకు భయమేస్తుంది. ఈ కారణంగా పంట పొలాల్లో కనిపించే పాములన్నింటిని చంపేందుకు రైతులు వెనుకాడరు. కానీ పాములు రైతులకు మేలే కలిగిస్తాయి. పంట పొలాల్లో ఉన్న ఎలుకలను తింటాయి. దీంతో ధాన్యపు కంకుల్ని తినకుండా ఇవి రక్షిస్తుంటాయి.

సేంద్రియ ఎరువులే మేలు..

అధిక మొత్తంలో రసాయన ఎరువులు వినియోగించడం వల్ల వచ్చే పంట దిగుబడిని ఆహారంగా తీసుకున్న వారికి రోగాలు ప్రబలుతున్నాయి. అదే సేంద్రియ ఎరువులతో పంటలు పండిస్తే పంట దిగుబడులు పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చు. భూములు సారవంతంగా ఉంటాయి.



సందర్భం

తల్లి పాలు.. బిడ్డకు ఎంతో మేలు

- తల్లిపాలు శ్రేష్టమైనవి
- వ్యాధికారక క్రిములు తల్లిపాలలో ప్రవేశించవు
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు



తల్లి పాలు తాగు.. నూరేళ్లు జీవించు.. అని తల్లి పాల గొప్పతనాన్ని ఓ కవి వర్ణించాడు. పుట్టిన శిశువుకు ప్రకృతి ప్రసాదించిన వరం అమ్మపాలు. బిడ్డ పరిపూర్ణ ఆరోగ్యంగా ఎదగాలంటే అమ్మపాలు తప్పనిసరి. కాని పాశ్చాత్య సంస్కృతి, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక మహిళ.. అమ్మ అప్యాయత, అనురాగాలను దూరం చేస్తోంది. శిశువు పుట్టిన నాటినుండే డబ్బా పాలను అలవాటు చేయడంతో చిన్నారులు వ్యాధుల బారిన పడుతున్నారు. బిడ్డకు కడుపునిండా పాలు పడితే తల్లి అందం తరుగుతుందన్న అపోహలతో బిడ్డకు డబ్బాపాలు పట్టిస్తున్నారు. నేటి ఆధునిక యుగంలో పురుషులకు దీటుగా పలు రంగాలలో రాణిస్తుండటంతో సమయానికి పాలు అందించలేని తల్లులు సైతం ఈ డబ్బా పాలవైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో చిన్నారులు అనారోగ్యం బారీన పడుతున్నారు. తల్లిపాలు బిడ్డకు పట్టించకపోవడంతో పిల్లలతో పాటు తల్లులకు సైతం అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతీ సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తూ మహిళలను చైతన్యపరుస్తున్నారు.

-నిజామాబాద్

● అమ్మపాలే శిశువుకు ఆరోగ్యం..

బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఆయుష్షు పెరగాలన్న తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. తల్లికి మొదటి మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు ఎంతో శ్రేష్టమైనవి. వీటిని తప్పనిసరిగా పుట్టిన బిడ్డకు తాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

● అనారోగ్యం పాలవుతున్న తల్లులు..

బిడ్డకు పాలు ఇవ్వకపోవడం వల్ల బిడ్డతో పాటు తల్లి కూడా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. చిన్నారులు పాలు తాగడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధులు దూరం చేయడమే కాకుండా గర్భిణీగా ఉన్న సమయంలో శరీరంలో పెరిగే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పిల్లలకు పాలు ఇవ్వడం వలన శరీర అందం తగ్గుతుందనేది కేవలం అపోహ అని వైద్యులు చెబుతున్నారు. పిల్లలకు పాలిచ్చే స్త్రీల కంటే పాలు ఇవ్వని స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా కనబడుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే క్యాన్సర్ నుంచి కాపాడుకోగల శక్తి బిడ్డకి పాలు ఇవ్వడం ద్వారా స్త్రీ పొందుతున్నదన్న మాట.

● తల్లిపాలలో పోషక విలువలు..

పాపాయికి అవసరమైన అన్ని పోషక పదార్థాలు తల్లిపాలలో ఉంటాయి. అంతకంటే ప్రధానమైన అంశం ఏమిటంటే ఈ పోషక పదార్థాలన్నీ పాపాయి జీర్ణించుకోగలిగే స్థితిలో, పరిమాణంలో ఉంటాయి. తల్లిపాలలో ప్రోటీన్లు పూర్తిగా జీర్ణమై శక్తిగా మారే స్థితిలో ఉంటాయి. పాపాయికి అవసరమైనంత కాల్షియం కూడా తల్లిపాల ద్వారా అందుతుంది

● తీసుకోవాల్సిన ఆహారం...

- గర్భిణీగా ఉన్నప్పటి నుంచి సలాడ్, ఆకు కూరలు రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల ప్రసవం తరువాత సరిపడా పాలు వస్తాయి.
- పాలకూర కూడ తల్లిపాలు సమృద్ధిగా స్రవించేందుకు తోడ్పడుతోంది. పై సూచనలు పాటించి మీ పాపాయికి ప్రకృతి ప్రసాదించిన వరాన్ని అందించి మీరు, మీ పాపాయి ఇద్దరు ఆరోగ్యంగా ఉండండి. ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం ఏముంది మరీ.. ఆరోగ్య వంతులే ధనవంతులని మరిచిపోకూడదు.

● రోగ నిరోధక శక్తి

- అనేక రకాలైన వ్యాధులు రాకుండా నిరోధించగల పదార్థాలు తల్లిపాల ద్వారా పాపాయికి అందుతాయి.
- విరేచనాలు కావడానికి కారణమైన సూక్ష్మజీవులను నాశనం చేయగల రక్షణ కణాలు తల్లిపాలలో ఉంటాయి.
- మలేరియా రాకుండా కాపాడే పారాఎమిన్‌బెంజామిన్ ఆమ్లం తల్లి పాల ద్వారా అందుతుంది.
- మధ్య వయస్సులో వచ్చే ఎథిరోస్క్లిరోసిన్ వ్యాధి రాకుండా రక్షణనిస్తాయి.
- ఇంకా రకరకాల వ్యాధులకు కారణమైన బ్యాక్టీరియా, వైరస్ నుంచి తల్లిపాలు రక్షణనిస్తాయి.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం..



తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానం. ఎంతో విలువైన పోషక పదార్థాలు కలిగిన తల్లి పాలతో పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరుగుతారు. ప్రతీ తల్లికి తన బిడ్డకు కావల్సినన్ని పాలను స్రవిస్తుంటుంది. పైపాలు వాడటం వలన ప్రయోజనాల కంటే అనర్థాలే అధికంగా వస్తాయి. శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తల్లిపాలే తాగించాలి.

- డాక్టర్ హరికృష్ణ, పిల్లల వైద్యనిపుణులు, నిజామాబాద్


పోచారం ప్రాజెక్ట్‌లో అడుగంటిన నీటి దృశ్యం

ఆంధ్రజ్యోతి విజిట్

పోచారంలో.. అడుగంటిన నీరు

- వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా జాడ లేని భారీ వర్షాలు
- ప్రశ్నార్థకంగా ఖరీఫ్ సాగు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

నాగిరెడ్డిపేట: వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా.. భారీ వర్షాలు లేకపోవడంతో కొత్తగా నీరు రాక పోచారం ప్రాజెక్ట్‌లో నీరు అడుగంటిపోయింది. దీంతో ప్రస్తుత ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. వర్షాకాలం ప్రారంభంలోనే వర్షాలు సకాలంలో పుష్కలంగా కురిసినట్లయితే ప్రాజెక్టులు నిండి ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యేవి. కానీ వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులు నీరు లేక బోసిపోతున్నాయి. పోచారం ప్రాజెక్టు నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 17వేల ఎకరాలకు సాగునీరందిస్తోంది. గత సంవత్సరం ఖరీఫ్‌లోనూ వర్షాలు సకాలంలో కురవలేదు. సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు అదే నెల 23న ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. గత సంవత్సరం కూడా పోచారం ప్రాజెక్టు సకాలంలో నిండనందున ఆయకట్టు రైతులు పంటలు సాగు చేయలేకపోయారు. ఖరీఫ్ పంట కాలం పూర్తయ్యాక ప్రాజెక్టు నిండినందున ఖరీఫ్‌లో ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయలేదు. దీంతో ఖరీఫ్‌లో ఆయకట్టు భూములు సాగుకు నోచుకోలేదు. రబీలో మాత్రం నాగిరెడ్డిపేట మండలంలోని ఏజోన్‌కు ప్రాజెక్టు ద్వారా నీటిని అందించారు. దీంతో రబీలో మాత్రం ఏజోన్ భూములు సాగయ్యాయి. ప్రాజెక్టులో నీటి నిల్వ మొత్తం 1.82 టీఎంసీలు(21 అడుగులు). ప్రస్తుతం ప్రాజెక్టులో 6 అడుగుల మేరకు మాత్రమే నీరు ఉంది. 0.7టీఎంసీ మాత్రమే నిల్వ ఉంది. రెండు నెలల వర్షాకాలం గడిచిపోయినా వర్షాలు భారీగా కురవకపోవడంతో నీరు లేక ప్రాజెక్టు బోసిపోతోంది. ప్రాజెక్టును నమ్ముకొని వరినార్లు వేసుకున్న ఆయకట్టు రైతులందరు వర్షాల కోసం నిత్యం ఎదురు చూస్తున్నారు. వేసిన నారుమళ్లని ముదిరిపోతున్న దశకు చేరుకుంటున్నాయి. దీంతో వర్షాలు ఎప్పుడు కురుస్తాయో, తాము ఎప్పుడు నాట్లు వేసుకోవాలో.. అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టు భూములన్ని ప్రస్తుతం వరి నాట్లు లేక ఎక్కడికక్కడ బీడు భూములే కనిపిస్తున్నాయి. అయితే ఆగస్టు 15లోపు వరి నాట్లు వేసినట్లయితే పంటదిగుబడి అధికంగా ఉంటుందని మండల ఏవో విజయశేఖర్ తెలిపారు. ఆగస్టు 15 దాటిన తర్వాత వరి నాట్లు వేసుకున్నట్లయితే పంట దిగుబడి తగ్గుతుందని వ్యవసాయాధికారి సూచిస్తున్నారు. అధికారుల సూచన మేరకు ఆగస్టు 15వరకు మాత్రమే నాట్లు వేయాల్సి ఉండగా గడువు మాత్రం 15 రోజులు ఉండడంతో ఇప్పటివరకు ప్రాజెక్టులో నీరు లేక అప్పట్లోగా వరి నాట్లు పూర్తవుతాయో లేదోనని వర్షాలు ఎప్పుడు కురుస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వర్షాలు ఆలస్యంగానైనా కురుస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశంపై ఆశగా ఎదురు చూస్తున్నారు.


పోచారం ఆయకట్టు కింద నాగిరెడ్డిపేటలో బీడుగా ఉన్న భూములు

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK One Mall 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
BIG Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
BIG Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA MOVIEPLEX - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC Cinemas కృష్ణ కళామందిర్ - జనగాం | SVC Cinemas శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం

Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన

2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15

PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20

PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00

PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00

PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45

BIG Cinemas AMEERPET ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45

Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

Cinépolis ATTAPUR అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45

TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30

Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35

దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40

ASIAN CINE SQUARE సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15

INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00

INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15

BVK MULTIPLEX ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15

ASIAN SHAH SHAHENSHAH షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15

ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్

సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం

శివరంజిని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్

ఇస్నాపూర్ డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్

లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక


రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ

తారకరామా 70 ఎంఎం - కాచిగూడ

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్

వెంకటాద్రి 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	

షామా సినిమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదుర్‌పుర

యాదగిరి 70 ఎంఎం ఎ/సి - సంతోష్‌నగర్

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్

ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి

శ్రీసాయిరాజా 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్

సెన్సేషన్ ఇన్‌సోమియా 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్


ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

తిరుమల - నిజామాబాద్	సాయిరాజా - షాద్‌నగర్	అలంకార్ - సూర్యాపేట్	మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - తాండూరు	సాయికృష్ణ ఎ/సి - కోదాడ	ముక్తా ఎ2 - గుల్బర్గ
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం	సినీమ్యాక్స్ - జహీరాబాద్	దుర్గా కళామందిర్ - జగిత్యాల	అమర్ 70 ఎంఎం ఎ/సి - భల్కి
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్	పరమేశ్వరి - కొత్తగూడెం	శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	అమర్ 70 ఎ/సి - గంగావతి
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్			మరియు మీ అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

రంగా 70 ఎ/సి - వనపర్తి **మహేశ్వరి** - మహబూబ్‌నగర్ **బాబా** 35 - నారాయణ్‌పేట్

మరియు మీ అభిమాన థియేటర్లలో

REJENDER FILMS - 9848162553

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి -అబిడ్స్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	

రామకృష్ణ 70 - వరంగల్	**రంగా** 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్	**కిన్నెరసాని** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

మరియు మీ అభిమాన థియేటర్లలో

Releases - 9296509333 / 9989522999

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా - మూసాపేట్

విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	అలంకార్ - సూర్యాపేట	కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్	కృష్ణప్రియ - కోదాడ	మహేశ్వరి - మహబూబ్‌నగర్

మరియు మీ అభిమాన థియేటర్లలో

N CINEMAS 9121466509

బీర్కూర్ మండలంలో నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

బీర్కూర్: మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని రహస్య స్థావరంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సంఘటనలో నలుగురి పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 4,090 రూపాయలల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని బాన్సువాడ మున్సీఫ్ కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్వ్యూ

లబ్ధిదారులకు చెక్కులను అందజేశాం



హన్మండ్లు, ఇన్‌చార్జ్ వీఆర్వో
బైరాపూర్

ఆంధ్రజ్యోతి: బైరాపూర్ క్లస్టర్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి ? మీరు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్నాయి ?

వీఆర్వో: బైరాపూర్ క్లస్టర్ పరిధిలో బరంగేడ్గి, మల్లాపూర్, సంబాపూర్, నాగాపూర్ గ్రామాలు ఉన్నాయి. దీంతో ఒకే చోట ఉండడం కుదరదు.

ఆంధ్రజ్యోతి: క్లస్టర్ పరిధిలో సాదాబైనామా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి ? వారికి పట్టా పాస్‌బుక్‌లు ఎప్పుడు అందిస్తారు?

వీఆర్వో: బరంగేడ్గిలో 16, నాగాపూర్‌లో 2, బైరాపూర్‌లో 7, మల్లాపూర్‌లో 2 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు దరఖాస్తులు తిరస్కరించాం. మిగిలిన వాటిని ఆమోదించాం. వారికి త్వరలో పట్టాపాస్‌బుక్‌లు, టైటిల్ డీడ్లు అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: షాదీముబారక్, కల్యాణలక్ష్మీ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? వారికి డబ్బులు అందజేశారా ?

వీఆర్వో: మొత్తం 9దరఖాస్తులు వచ్చాయి. 9 మందికి చెక్కులు అందజేశాం.

లెన్స్ స్టోరీ

డ్రైనేజీలు నిర్మించండి సారూ!



రోడ్లపై పారుతున్న మురికి నీరు

బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో గత కొన్నేళ్ల క్రితం ఇందిరా కాలనీని ఏర్పాటు చేసి సుమారు 40ఇళ్లను నిర్మించారు. కానీ ఆ కాలనీలో డ్రైనేజీలను నిర్మించకపోవడంతో ఇళ్లల్లో నుంచి వస్తున్న మురికి నీరంతా రోడ్లపైనే పారుతుంది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ప్రతి వర్షాకాలంలో ఈ కాలనీ జలమయమవుతుంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీల నిర్మాణాన్ని చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

(-బీర్కూర్)

శిథిలావస్థలో దామరంచ గ్రామపంచాయతీ భవనం

● ఎప్పుడు కుప్ప కూలుతుందోనని భయపడుతున్న సిబ్బంది



ప్రమాదకరంగా మారిన పంచాయతీ భవనం

బీర్కూర్: దేశానికి పల్లెలో పట్టుకొమ్మలని జాతిపిత మహత్మ గాంధీ చెప్పారు. కానీ గ్రామాల్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలే మూలాధారాలు. కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీల పరిస్థితి దుర్భరంగా తయారైంది. ఎన్నో సంవత్సరాల కింద కట్టిన గ్రామ పంచాయతీలు నేడు శిథిలావస్థకు చేరుకొని కుప్ప కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ భవనాల్లో కూర్చొని గ్రామాభివృద్ధి కోసం చర్చలు జరిపే పరిస్థితి లేకుండా పోతుందని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. బీర్కూర్ మండలం దామరంచ గ్రామ పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొంది. 30యేళ్ల కిందట ఆనాడు అడ్డదిడ్డంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి దాపురించింది. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో చిన్నపాటి వర్షాలకే భవనం ఊరుస్తుందని లోపల కూర్చుండే పరిస్థితి లేకుండా పోతుందని సర్పంచ్ బోయి శంకర్, పాలకవర్గ సభ్యులు పేర్కొంటున్నారు. గ్రామంలో సుమారు మూడువేల వరకు జనాభ ఉంది. అయినప్పటికి గ్రామపంచాయతీ భవనం మాత్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని చూసేందుకు వికారంగా కనిపిస్తుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం ఇటీవల కురిసిన వర్షాలకు లోపల ఊరుస్తు ఉంది. భవనం లోపలి స్లాబ్ పెచ్చులూడిపోతున్నాయి. ప్రతీ వర్షాకాలంలో భవనం పై నీరుచేరి ఊరుస్తుండడంతో లోపల కూర్చోవడానికి వీలు లేకుండా పోతుంది. దీంతో గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు, కుర్చీలు, సామాగ్రి వస్తువులు అన్నీ తడిసి ముద్దవుతున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ భవనం ఎప్పుడు కూలుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నామని కానీ ప్రజా అవసరాల దృష్ట్యా గ్రామ పంచాయతీ భవనంలోకి రావడం తప్పడం లేదని సర్పంచ్ శంకర్ తెలిపారు. ఇప్పటికైనా పాలకులు వెంటనే స్పందించి నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

7వ రోజుకూ కార్మికుల సమ్మె

బాన్సువాడ టౌన్: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతు సివిల్‌సప్లై హమాలీలు చేపట్టిన సమ్మె సోమవారానికి ఏడోరోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా హమాలీలు స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యాక్షుడు దుబాస్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం సివిల్‌సప్లై హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రూ. 10వేల బోనస్ చెల్లించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, కె. సాయిలు, శంకర్, పాశోద్దిన్, హన్మండ్లు, ఆర్. సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

బాన్సువాడ: మండలంలోని తాడ్కోల్ సబ్‌సెంటర్ పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రుబెల్లా వ్యాక్సిన్ పై ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిచిన్నారికి రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని ఆవరు సూచించారు. 9నెలల చిన్నారుల నుంచి 15సంవత్సరాల లోపు విద్యార్థులందరికి వ్యాక్సిన్ వేయాలన్నారు. ఆగష్టు 17నుంచి వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రారంభమవుతుందని, నెలాఖరు వరకు కొనసాగుతుందని వారు తెలిపారు.

బాన్సువాడ గ్రామపంచాయతీ దుకాణాల సీజ్

● సంవత్సరం పాటు చెల్లించని అద్దెలు ● కేసు కోర్టులో ఉండడంతో ధరను నిర్ణయించని అధికారులు
● వారం పాటు సమయం ఇస్తే అద్దెలు చెల్లిస్తాం ●ఆర్డీవోకు, పాలక వర్గానికి దుకాణాదారుల మొర



దుకాణ సముదాయాలను సీజ్ చేస్తున్న అధికారులు

బాన్సువాడ: పట్టణంలోని గ్రామపంచాయతీ దుకాణ సముదాయాల యజమానులు సంవత్సరం పాటు అద్దెలు చెల్లించకపోవడంతో సోమవారం పంచాయతీ ఈవో రమేష్ ఆధ్వర్యంలో దుకాణాలను సీజ్ చేశారు. సంవత్సరంగా అద్దెలు చెల్లించకపోవడంతో పాటు నూతనంగా వేలంపాటలో దక్కించుకున్న లబ్ధిదారులకు కూడా దుకాణాలను కేటాయించకపోవడంతో గత కొన్నేళ్లుగా దుకాణాలు నడిపిస్తున్న యజమానులు కోర్టులో కేసు నమోదు చేయించారు. దీంతో కోర్టు తీర్పు వచ్చేంత వరకు దుకాణాల అద్దెను కానీ, ధరను కానీ నిర్ణయించకపోవడంతో అద్దెలు చెల్లించడంలో జాప్యం జరిగింది. చివరికి గ్రామపంచాయతీ దుకాణ సముదాయాలను సీజ్ చేయడం జరిగింది. దీంతో దుకాణదారులు ఆర్డీవో రాజేశ్వర్, గ్రామపంచాయతి పాలకవర్గ సభ్యులకు వారం సమయం ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న మొత్తం అద్దెలను చెల్లిస్తామని మొర పెట్టుకున్నారు. దీంతో పాలకవర్గ సభ్యుల తీర్మానం మేరకు ఆర్డీవో వారం పాటు సమయం కేటాయించారు. వారం రోజుల తర్వాత ఎవరైనా అద్దెను చెల్లించకుంటే దుకాణాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిదంగా దుకాణాదారులు దుకాణాలపై వేసిన కేసును వెంటనే ఉపసంహారించుకోవాలని, లేని యెడల కొత్తగా వేలంపాటలో దక్కించుకున్న వారికి కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. దుకాణదారులు కేసును ఉపసంహారించుకుంటామని కోర్టు నిర్ణయానికి కట్టుబడే అద్దెరేట్లను పెంచుతామని ఆర్డీవో తెలిపారు.

విద్యార్థులపై పోలీసు దాడులు అప్రజాస్వామికం

● బాన్సువాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

బాన్సువాడ: కరీంనగర్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన విద్యార్థులను అడ్డుకోని పోలీసులు వారిపై దాడులకు పాల్పడడం అప్రజాస్వామికం అని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఖలీల్ తీవ్రంగా ఖండించారు పోలీసుల వైఖరికి నిరసనగా సోమవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో విద్యార్థులతో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై పోరాడితే దాడులు చేయడం సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దాడి చేసి వారిని చితకబాదడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కల్యాణ్, కృష్ణ, శంకర్, గంగా ప్రసాద్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి'

బాన్సువాడ: బిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లిలో గత కొన్ని రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు ధ్వంసం చేశారని వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగ్గ ఆనంద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బోర్లం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతు విగ్రహాల ధ్వంసం చేసే సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాజన్న సిరిసిల్లా జిల్లాలో దళితులపై జరిగిన పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తూ వారికి సంఘీబావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రె మోహన్, జీవన్, రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

● బీసీ సంఘ నియోజకవర్గ ఇన్‌చార్జి గంగాధర్

బాన్సువాడ టౌన్: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వనం గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రతిపాదికన బీసీలే అధిక శాతం ఉన్నప్పటికి పాలకులు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిసిల 50 శాతం రిజర్వేషన్ కోసం ఆగష్టు 7, 8, 9 తేదిలలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

బాన్సువాడ: సిరిసిల్ల రాజన్న జిల్లాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్వహించనున్న బహిరంగ సభకు బాన్సువాడ మండలం నుంచి పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో బయలుదెరి వెళ్తున్న సమయంలో సోమవారం ఉదయం బాన్సువాడ ఎస్ఐ శివరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేపట్టారు. రాష్ట్ర పో లీస్ శాఖ పిలుపు మేరకు పార్టీ బహిరంగ సభకు అనుమతులు లేవని, ఆ సభకు ఇతర మండలాల నుంచి నాయకులు బయలు దేరకుండా అరెస్టులు చేయాలని ఆదేశాలు జారీ కావడంతో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేయడం జరిగింది. అదే విధంగా బీర్కూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను బీర్కూర్ ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి 12మంది కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. అరెస్ట యిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాసుల బాల్‌రాజ్, నాయకులు ఉపసర్పంచ్ ఖాలేఖ్, చంద్రశేఖర్‌గౌడ్, నర్సన్నచారి, అఫ్రోజ్, బిట్లసురేందర్, శంకర్, గంగారం, తదితరులు ఉన్నారు.

ఛలో హైదరాబాదును విజయవంతం చేయండి

● సీసీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి

బాన్సువాడ టౌన్: నేడు హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్ర సమగ్రాభివృద్ధి పై తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్మికులు, కార్యకర్తలను కోరారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఐ నాయకులు జె. భూమయ్య, సాయిలు, శంకర్, హాన్మండ్లు, పాశోద్దిన్, కె. సాయిలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద మీ-సేవా కేంద్రంలో వినియోగదారుల అవస్థలు

బిచ్కుంద: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ధ్రువపత్ర ఆన్‌లైన్‌లో నమోదుకు మీసేవా కేంద్రాల ద్వారా పత్రాలు పొందడానికి విద్యార్థులు, రైతులు నానా కష్టాలు పడుతున్నారు. 10రోజులుగా ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లో సాంకేతిక లోపాలు ఏర్పడి విద్యార్థులు ఆదాయ, కుల ధ్రువపత్రాల దరఖాస్తులు రైతుల పట్టాపాసుబుక్, వన్ బీ, కంప్యూటర్ పహానీ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మీ-సేవా కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు, విద్యార్థులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇంటర్వ్యూ

సంఘ సభ్యులకు రుణాలను అందించాం



బాబురావు, సొసైటీ కార్యదర్శి జుక్కల్

ఆంధ్రజ్యోతి: జుక్కల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారా?

అధికారి: మండలంలో మూడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఈ కొనుగోలు కేంద్రాల నుంచి ఎంత వరి ధాన్యం కొనుగోలు చేశారు?

అధికారి: కొనుగోలు కేంద్రం నుంచి 51,503 బస్తాలకు గాను 20వేల 601 క్వింటాళ్ల కొనుగోలు చేశాం

ఆంధ్రజ్యోతి: ఈ కొనుగోలు కేంద్రం నుంచి ఎంత కమీషన్ వచ్చింది?

అధికారి: మూడు కొనుగోలు కేంద్రాల నుంచి 6లక్షల 40వేల కమీషన్ వచ్చింది

ఆంధ్రజ్యోతి: సంఘం నుంచి దీర్ఘకాలీక రుణాలు, స్వల్పకాలిక రుణాలు ఎంత మందికి ఇచ్చారు?

అధికారి: దీర్ఘకాలిక రుణాలు 75 మందికి గాను రూ. 2కోట్ల 62వేలు ఇచ్చాం. స్వల్పకాలిక రుణాలు 1802 మంది రైతులకు గాను రూ. 3కోట్ల 95లక్షలు ఇచ్చాం. మాడిగెడ్ గాను 45మందికి రూ. 2కోట్ల 34లక్షలు రుణాలు ఇచ్చాం.

సమస్యల వలయంలో ఆర్టీసీ బస్టాండ్

● పెచ్చులు ఊడుతున్న భవనం ● అధ్వానంగా ప్రాంగణ పరిసరాలు ● రాత్రి వేళలో మందుబాబులకు నిలయం



వృథాగా ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలు.. బస్టాండు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

జుక్కల్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండును 1992 సంవత్సరంలో క్రాంతి పథకంలో భాగంగా బస్టాండును నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. రాత్రి 7 గంటలు దాటితే ఒక్క బస్సు బస్టాండులోకి రాదు. బస్టాండు వైపు ఒక్క ప్రయాణికుడు చూడరు.. బయట రోడ్డుపై నిలబడతారు. బస్టాండు పైకప్పు పెచ్చులు ఊడి ప్రయాణికులపై పడుతున్నాయి. బస్టాండులో ప్రయాణికులు కూర్చోవటానికి భయపడుతున్నారు. బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్సు గోడలకు పగుళ్లు వచ్చాయి. ఎప్పుడు కాంప్లెక్సు గోడలు కూలిపోతాయోనని ప్రయాణికులు భయంభ్రాంతులకు చెందుతున్నారు. రాత్రి సమయంలో మందుబాబులకు నిలయంగా మారింది. బస్టాండ్ పక్కన ప్రైవేటు వ్యక్తుల భవనాలు నిర్మిస్తున్నారు. అక్కడే ఇసుక, కంకర, బండరాళ్ల అక్కడే నిల్వ చేస్తున్నారు. బస్టాండ్ పక్కన వ్యాపారులు వ్యర్థపదార్థాలు వేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు దుర్వాసన వస్తుండడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు శిథిలావస్థలో ఉన్నాయి. బస్టాండులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది ఈ బస్టాండులో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ప్రయాణీకులు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు చేస్తున్నారు. మూడు రాష్ట్రాలకు మూల బిందువు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా జుక్కల్ బస్టాండు రూపురేఖలు మారలేదని మండల ప్రజలు అంటున్నారు. బస్టాండు పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫారం ఉంది. దీంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. బస్టాండు పక్కనే గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను డంపింగ్ చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నూతన భవన నిర్మాణ పనులు నిలిపి వేశారు. ఇప్పటికైనా సంబంధిత నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

హమాలీ కార్మికుల భిక్షాటన

పిట్లం: మండల కేంద్రంలో పౌరసరఫరా హమాలీ కార్మికులు వారి సమస్యలు తీర్చాలని కోరుతు వారం నుంచి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం నేడు ఛలో హైదరాబాద్‌కు తరలనున్నామని, జిల్లాలో గల హమాలీ కార్మికులు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని జిల్లా కార్మిక సంఘ కోశాధికారి బుర్రెంబాల్‌రాజ్ కోరారు.



భిక్షాటన చేస్తున్న హమాలీ కార్మికులు

ఆధునికీకరణ పనుల పరిశీలన

నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీల పనులను సోమవారం బోధన్ నీటిపారుదల శాఖ ఈఈ మధుకర్‌రెడ్డి పనులను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులను నాణ్యతతో కూడిన పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టరును ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది: ఎమ్మెల్యే షిందే

మద్నూర్: ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని ఉపాధ్యాయుడే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాడని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిందే అన్నారు. సోమవారం మద్నూర్ మండల విధ్యాధికారి పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గురువు లేనిదే విద్యానర్జించడం అసాధ్యమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని వారు తమ వృత్తిలో చేసిన మంచి పనులనే ప్రజలు గుర్తిస్తారని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎంఈవో భరత్‌భూషణ్‌కు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బస్వరాజ్ పటేల్, ఎంపీపీ గోదావరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సాయాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు

● ఔట్‌సోర్సింగ్ క్రమబద్ధీకరణకు సీఎం ఆమోదం ● మద్నూర్‌లో 18 మందికి ప్రయోజనం

మద్నూర్: ఏన్నో ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో జీవితాలను నెట్టుకోస్తున్న విద్యుత్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయి. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఫైళ్లపై సంతకం చేశారు. తద్వారా జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎన్ఎస్‌పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 20,903 మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు క్రమబద్ధీకరణకు నోచుకోనున్నారు. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణపై 4సంస్థలకు సంబంధించిన పాలక మండళ్లు గతంలోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ కోర్టు కేసుల నేపథ్యంలో ఈ ప్రకియలో జాప్యం జరిగింది. అయితే ఇటు ప్రభుత్వం అటు జెన్‌కో, ట్రాన్స్‌కో ఏపీసీపీడీసీఎల్‌కు చెందిన పాలక మండళ్లలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి క్రమబద్ధీకరణకు సిఫార్సులు సిద్ధం చేసి సీఎం వద్దకు పంపగా ఆయన ఆమోద ముద్ర వేశారు. మద్నూర్ మండలంలో 18మందికి, బాన్సువాడ డివిజన్ పరిధిలో 189మంది, ఉమ్మడి జిల్లాల పరిధిలో 1055 మంది ప్రయోజనం పొందనున్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులు కింది సర్టిఫికేట్లు తీసుకురావాలి

క్రమబద్ధీకరణ కానున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులు సర్టిఫికేట్ల సమయంలో విధిగా నాల్గు జతల సర్టిఫికేట్లు జిరాక్స్‌సెట్లు దగ్గరుంచుకోవాలని అధికారులు సూచించారు. ఇందులో ఎస్ఎస్‌సి మెమో, బోనాఫైడ్ సర్టిఫికేట్, కులం, నేటివిటి, అకడామిక్ క్వాలిఫికేషన్ (ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, పీజీ డిప్లొమా), ఎంప్లాయిమెంట్ కార్డు, నాల్గు పాస్‌ఫోటోలు, రూ. 100 బాండ్‌పేపర్, ఆధార్‌కార్డు , హెల్త్ కార్డు(వాచ్‌మెన్), సర్టిఫికేట్లు అటెస్టెడ్ చేయబడి ఉండాలని తెలిపారు. ఒరిజనల్ సర్టిఫికేట్లు తమ వెంట ఉంచుకోవాలి.

చాలా సంతోషంగా ఉంది..



ప్రభుత్వం తమ లాంటి విద్యుత్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడం సంతోషంగా ఉంది. తెలంగాణలో రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్టు వారిని క్రమబద్ధికరించడం హర్షించదగ్గ విషయం

సంజయ్, మద్నూర్

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు ..



సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణాలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరించినందుకు కృతజ్ఞతలు.

రాజ్‌కిరణ్, మద్నూర్

చెన్నమ్మ కోరికి పోటెత్తిన భక్తులు



చెన్నమ్మ కోరిలో భక్తుల సందడి


మద్నూర్: శ్రావణ సోమవారం పురస్కరించుకుని చెన్నమ్మ కోరి శివాలయంలో భక్తుల తాకిడి పెరిగింది. మండలంలోని కోడ్చిరా గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి శివాలయానికి శ్రావణమాసంలో భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారు. కోడ్చిరా ఎంపీటీసీ కృష్ణ శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు కాలినడకన చెన్నమ్మ కోరి శివాలయానికి తరలి వచ్చారు.

రావిచెట్టు అడుగుభాగంలో శివలింగం

చెన్నమ్మ కోరి ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు అడుగు భాగంలో ఉన్న శివలింగానికి పూజలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. శ్రావణ సోమవారం మహిళలు ఈ శివలింగానికి ప్రత్యేక బేల్ పత్రితో, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి చెన్నమ్మ కోరి ఆలయంలో శివాలయంతో పాటు కోనేరు ఉంటుంది. ఈ కోనేరులో స్నానాలు ఆచరించి శివాలయంలో పూజలు చేస్తారు.

వర్షాలు కురవాలని జలాభిషేకాలు

జుక్కల్: మండలంలోని కౌలస్ గ్రామంలో సోమవారం వర్షాలు కురవాలని గ్రామస్థులు జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని దేవతలకు పూజలతో పాటు ప్రత్యేక జలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొల్ల హన్మండ్లు, ఉమాకాంత్ దేశాయి, నర్సింగ్‌దొర గ్రామస్థులు పాల్గొన్నారు.



జలాభిషేకానికి నీటిని తీసుకెళ్తున్న ప్రజలు

ఎస్సీ కార్పోరేషన్ రుణాల గడువు పెంచాలి: జడ్పీటీసీ

బిచ్కుంద: నిరుద్యోగ షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని జడ్పీటీసీ సాయిరాం సోమవారం తహసీల్దార్‌కు వినతిప్రతం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాలలో రుణాల కోసం దరఖాస్తులో జత పర్చాల్సిన ఆదాయ, కుల ధృవ పత్రాలు సాంకేతిక లోపల వల్ల రావడం లేదన్నారు. ఆన్‌లైన్‌లో ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జూలై 31 తేదీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పెంచాలని ఆయన కోరారు. స్పందించిన మండల తహసీల్దార్ గోవర్దన్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందే ధరఖాస్తు గడువు విషయమై వచ్చిన వినతిపత్రం విషయమై జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు.

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these



A. Ravi Prakash Reddy
Senior Faculty

19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1 2) 1 3) 3 4) 3 5) 3 6) 4 7) 2 8) 4 9) 1 10) 3
11) 4 12) 2 13) 3 14) 2 15) 4 16) 4 17) 2
18) 3 19)4 20) 1 21) 4 22) 3 23) 4 24) 2
25) 4 26) 3 27) 4 28) 1 29) 3 30) 3 31) 4
32) 1 33) 4 34) 1 35) 2 36) 4 37) 4 38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైక్రోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^{\circ}C$ బి) $98.4^{\circ}F$ సి) $36.9^{\circ}C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^{\circ}C$ బి) $120^{\circ}C$ సి) $130^{\circ}C$ డి) $150^{\circ}C$

20. $10^{\circ}C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్థ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^{\circ}C$ బి) $32^{\circ}C$ సి) $-40^{\circ}C$ డి) $40^{\circ}F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^{\circ}C$ బి) $273^{\circ}C$ సి) $-273^{\circ}C$ డి) $546^{\circ}C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

			25) సి	34) బి	43) ఎ
1) బి	9) ఎ	17) బి	26) సి	35) బి	44) బి
2) సి	10) ఎ	18) డి	27) ఎ	36) ఎ	45) బి
3) ఎ	11) బి	19) బి	28) ఎ	37) సి	46) సి
4) బి	12) సి	20) సి	29) సి	38) బి	47) సి
5) డి	13) డి	21) ఎ	30) సి	39) బి	48) బి
6) బి	14) ఎ	22) బి	31) బి	40) ఎ	49) సి
7) సి	15) సి	23) ఎ	32) సి	41) సి	50) సి
8) బి	16) సి	24) డి	33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులు

● ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఆగని నకిలీ విత్తనాల విక్రయాలు



సాయిలు కొనుగోలు చేసిన కావేరి కంపెనీ విత్తనాలు

గాంధారి: నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం ఎన్ని ప్రత్యేక చర్యలు తీసుకున్నా వెంటనే దానికి విరుగుడును వ్యాపారస్థులు కనుక్కోంటున్నారు. నకిలీ విత్తనాలు తీసుకుని రైతులు నట్టేట మునుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నా.. ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని నాగ్లూర్ గ్రామానికి చెందిన సాయిలు అనే రైతు గాంధారిలోని పెస్టీసీడ్ దుకాణంలో మొక్కజొన్న విత్తనాలను తీసుకున్నారు. సదరు రైతు వ్యవసాయ భూమిలో మొక్కజొన్న వేయగా అందులో ఎక్కడ కూడా మొలకెత్త లేదు. దీంతో సదరు రైతు ఆర్థికంగా నష్టపోయాడు. కావేరి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను తీసుకున్నట్లు సదురు రైతు తెలిపాడు. ఆరు ఎకరాల్లో వేయగా ఎక్కడా మొలకెత్తకపోవడంతో సీడ్ నకిలీవే అని తోటి రైతులు చెబుతున్నారు. ఆరు ఎకరాలకు ఎంతో పెట్టుబడి పెట్టి అందరి రైతుల లాగా తన మొక్కజొన్న పంట కూడా చేతికొస్తే బతుకు సాగించవచ్చని ఆశించిన రైతుకు కన్నీరే మిగిలాయి. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో మండలంలో సుమారు 11వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటను రైతుల సాగు చేశారు. మరో 11 వేల హెక్టార్లలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. 5600 హెక్టార్లలో సోయా సాగు చేస్తున్నారు. ఆగా ఈ సంవత్సరం మొక్కజొన్న పంటపైనే రైతులు ఎక్కువగా దృష్టిపెట్టి పంట సాగు చేపట్టారు. గత సంవత్సరం అత్యధికంగా సోయా పంటను సాగు చేసిన రైతులు దిగుబడులు అనుకున్నంత స్థాయిలో రాకపోవడంతో ఈ ఏడాది మొక్కజొన్నపై ఆసక్తి చూపారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వం ఎన్ని ఎత్తులు వేసినా వ్యాపారులు వాటిని చిత్తు చేసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు ఉమ్మడి జిల్లాలోనే గాంధారి మండలం మారుమూల మండలం కావడంతో ఇక్కడికి అధికారులు వస్తారా.? అనే ఆలోచనలో వ్యాపారస్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని పెస్టీసీడ్, ఫర్టీలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తారని సమాచారం వస్తే కొంతమంది వ్యాపారులు ముందుగానే సమాచారం తెలుసుకొని దుకాణాలకు తాళాలు వేసుకుని వెళ్తున్నారు. అధికారులు వెళ్లగానే యథావిధిగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాలలో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయిన వారిని బయటకు రానివ్వకుండా ముందుగానే దుకాణ యజమానులు ఎంతో కొంత ఇచ్చి సెటిల్‌మెంట్ చేసుకున్నట్లు సమాచారం. నాగ్లూర్ గ్రామానికి చెందిన నష్టపోయిన రైతుకు ఓ మధ్యవర్తి డబ్బులు ఇప్పిస్తామని తొందరపాటు పడవద్దని ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. నకిలీ విత్తనాల వ్యవహారం బయటకు రాకుండా వ్యాపారులు జాగ్రత్తలు పడుతున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని చర్యలూ తీసుకున్నా నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలమౌవుతన్నారు.


మొలకెత్తని పంటలో బాధిత రైతు సాయిలు

వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి..

నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. ఆరు ఎకరాల పంటలో కావేరి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను వేశాను ఎకరంలో కూడా మొలకెత్తలేదు. వ్యవసాయాధికారులకు సమాచారం అందిస్తే భూమిని పరిశీలించి శ్యాంపిల్స్‌ను సేకరించారు. వ్యాపారులు ఏం చేసుకుంటావో చేసుకో అంటున్నారు. నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- సాయిలు, బాధిత రైతు

'చలో సిరిసిల్లా'కు వెళ్తున్న కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కామారెడ్డి: చలో సిరిసిల్లా కార్యక్రమానికి సోమవారం తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులను, ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనుమతి లేకుండా కార్యక్రమానికి తరలివెళ్తున్నందున పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, నల్లవెల్లి అశోక్, మాజీ సీడీసీ చైర్మన్ కారంగుల అశోక్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఆధ్యక్షుడు కైలాస్‌శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ కౌన్సిలర్ నిమ్మదామోదర్‌రెడ్డితో పాటు ఇతరులను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పోలీసులు ఆకారణంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. శాంతియుతంగా సిరిసిల్లాలో నిర్వహించే ధర్నాకు తాము తరలివెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారన్నారు. ప్రజాస్వామ్యాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం కూనీ చేస్తుందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా విజయం తప్పదన్నారు. నేరెళ్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఛలో సిరిసిల్లా కార్యక్రమానికి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులను అడ్డుకోని అరెస్టు చేసినట్లు తెలిపారు.

రోగులకు సేవాభావంతో వైద్యం అందించాలి

కలెక్టర్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి టౌన్ : వైద్యులు రోగులకు సేవాభావంతో వైద్యం అందించాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం కార్యక్రమాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో ప్రైవేట్ ఆసుపత్రుల వలే ప్రభుత్వ ఆసుపత్రులలోనూ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసేందుకు ఉద్యోగ విరమణ పొందిన వైద్యులు ముందుకు రావడంతో వారితో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ఇక్కడ వైద్యం అందిచాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సలహాలు, సూచనలు అందిస్తూ ఈ స్వచ్ఛంద సంస్థ సభ్యులు తమ సేవలను అందించనున్నట్లు ఆయన తెలపారు. విశ్రాంత సమయంలో 17 మంది విశ్రాంత ఉద్యోగులు రోగులకు సేవలు అందించేందుకు ముందుకు రావాడం చాలా గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఇంట్లో పిల్లాపాపలతో గడపాల్సిన సమయంలో ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలను అందిస్తామనడం అభినందనీయమన్నారు. ఇలాంటి వారు నేటి సమాజంలోని యువతకు ఆదర్శమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి పనికివచ్చే అంశాలతో యువత ముందుకు సాగాలన్నారు. ఎల్లారెడ్డిలో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ అజయ్ కుమార్, ఆర్డీవో దేవేందర్ రెడ్డి, ఎంపీపీ నక్క గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్రమోహన్, జడ్పీటీసీ సామెల్, వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

సింగూరు జలాలను వెంటనే విడుదల చేయాలి

● నసురుల్లాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో ● నాయకుల అరెస్టు


రాస్తారోకోలో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీర్కూర్ : సింగూరు జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వెంటనే విడుదల చెయ్యాలని, సాగర్ ఆయకట్టు రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. నసురుల్లాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వానికి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జీ కాసుల బాల్‌రాజ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై 60 రోజులు గడిచిపోతున్న సింగూరు జలాలు ఇప్పటి వరకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. సింగూరు జలాల కోసం రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి విడుదల విషయమై మంత్రి హరీష్‌రావుతో మాట్లాడినట్లు మంత్రి పోచారం చెప్పి నెల రోజులు గడుస్తున్నా సింగూరు జలాలు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చుక్క కూడా విడుదల కాలేదని విమర్శించారు. అసలు సింగూరు రిజర్వాయర్‌పై నిజాంసాగర్ ప్రాజెక్టు రైతాంగానికి హక్కు ఉందా ? లేదా? అనే విషయాన్ని మంత్రి వివరించాలని డిమాండ్ చేశారు. సింగూరు ప్రాజెక్టు లో 18 టిఎంసీల నీరు నిల్వ ఉందని అందులో 8 టీఎంసీలు నిజాంసాగర్ ప్రాజెక్టుకు రావాల్సి ఉందని అన్నారు. వెంటనే నీటిని విడుదల చేస్తే ఇక్కడి రైతాంగానికి మేలు చేసినట్లు అవుతుందన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతులు ఎన్నో ఆశలతో నారుమళ్లు వేసుకుని సాగర్ జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కొంతమంది నారుమల్లు వేసుకునిఉండగా, మరికొంత మంది అడపాదడపా కురిసిన వర్షాలకు నాట్లు వేసుకున్నారని ప్రస్తుతం అవి ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. సింగూరు జలాలను విడుదల చేయిస్తానని చెప్పిన మంత్రి పోచారం జలాలను విడుదల చేయిస్తారా ? లేదా ? అనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియపర్చాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇక్కడి రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సింగూరు జలాలను విడుదల చేయాలన్నారు. లేని యెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 16 మంది కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. రాస్తారోకోతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిషోర్‌యాదవ్, పోగునారాయణ, అబ్దుల్ అహ్మద్, శంకర్, రవి, రాచప్ప, దోంతురాం కాశీరాం, దామరంచ ఇక్బాల్, ఆరీఫ్, నారం శ్రీనివాస్, రమేష్‌సింగ్, దుర్కి హోటల్ జలీల్, నాచుపల్లి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.